Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

శుక్రవారం, 21 ఫిబ్రవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పరికి చెరువులో ఆక్రమణలను కూల్చివేసిన హైడ్రా



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట భూదేవి హిల్స్‌లో గురువారం హైడ్రా కొరడా ఝుళిపించింది. గాజులరామారం పరికి చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో వెలసిన నిర్మాణాలను కూల్చివేసింది. పోలీసుల భద్రత మధ్య కూల్చివేతలు చేపడుతున్నారు. ఉదయం మొదలయిన కూల్చివేతలు సాయంత్రం వరకూ కొనసాగాయి. రెండు భవంతులను, మూడు బేస్మెంట్లను తొలగించారు. ఇప్పటికే నివాసం ఉంటు న్న ఇళ్ల జోలికి వెళ్లకుండా నిర్మాణ దశలో ఉన్న వాటినే తొలగించారు. 50 గజాల స్థలాన్ని రూ.15 లక్షలకు కొన్నామని, ఇది ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తుందని తమకు తెలియదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# జల జగడం

## కృష్ణా నీరు ఏపీ పాలు.. ఢిల్లీలో ధర్నా చేద్దామా?



### ఏపీ జల దోపిడీని అడ్డుకోండి

### సాగర్ కుడి కాల్వ నుంచి ఏపీ జల దోపిడీ


### కేంద్ర జలశక్తి కార్యాలయం ముందు ధర్నా చేద్దాం పదండి

### కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి హరీశ్‌రావు సీరియస్

కృష్ణా జలాలను ఏపీ తరలించుకుపోతున్నా ఇదేమిటని రాష్ట్ర ప్రభుత్వం అడగలేదు. తెలంగాణ సోయిలేని ప్రభుత్వం ఇది.

– బీఆర్ఎస్ నేత హరీశ్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 20: కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఏపీ జల దోపిడీని అడ్డుకోవాలని మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాగు నీరు, తాగు నీరు ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలుగుతుంటే కాంగ్రెస్ పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. మూడు నెలలుగా నాగా ర్జునసాగర్ కుడి కాల్వ నుంచి ఏపీ ప్రభు త్వం రోజు 10వేల క్యూసెక్కుల నీళ్లు తరలించుకుపోతుంటే, తెలంగాణ ప్రభు త్వం చేవచచ్చి, చేష్టలుడిగి చేతులు కట్టు కొని చూస్తున్నదని, నీళ్ల మంత్రి నీళ్లు నములుతున్నారని హరీశ్ ఎద్దేవా చేశారు. 'కేంద్ర జలశక్తి, కేఆర్ఎంబీ ఆఫీ సు ముందు ధర్నా చేద్దాం పదండి.. మీకు చేతగాకుంటే మీ వెంట మేమూ వస్తాం.. అఖిలపక్షాన్ని తీసుకుపోండని' ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో గురువారం మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని, వేసవిలో తాగునీటి సమస్య ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ సోయిలేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంతటి నష్టం జరుగుతుందో ఇవాళ కళ్ల ముందు కనబడుతున్నదని ఆయన మండిపడ్డారు. కృష్ణా జలాల్లో ఏపీ తాత్కాలిక – మిగతా 2వ పేజీలో



### ఏపీ జల దోపిడీకి సహకరించింది మీరే కదా!

### మీ పాలనలోనే కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం

### బీఆర్ఎస్ నేతలపై మంత్రి ఉత్తమ్ ధ్వజం

## అంతా మీ అసమర్థతే .. కుమ్మక్కు అయ్యారుగా?

గతంలో ఏపీ ప్రభుత్వంతో అలాయ్ బలాయ్ చేసుకున్న బీఆర్ఎస్ పాలకులు ఉల్లంఘనలపై నోరు మెదపలేదు. టెలిమెట్రీ కూడా పెట్టలేదు.

– మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 20: సాగునీటి ప్రాజెక్టుల విషయం లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు పూర్తి వైఫల్యం చెందడమే కాకుండా.. ఏపీ జల దోపిడీకి పూర్తిగా సహకరించారని, కృష్ణా నది జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పాలనలోనేనని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును రూ. లక్ష కోట్ల ఖర్చుతో నిర్మించారని, అయినా ఆ ప్రాజెక్టు వాళ్ల హయాంలోనే కూలిపోయిందన్నారు. ఆ ప్రాజెక్టు వల్ల నీళ్లు రాలేదు.. కానీ వారి జేబులు నిండాయని చెప్పారు. పాలమూరు కింద ఒక్క ఎకరం ఆయకట్టుకూడా రాలేదన్నారు. గురువారం జలసౌధలో మీడియా సమావేశం లో మంత్రివర్గ సహచరులతో కలిసి మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగొద్దని – 2వ పేజీలో

## రాజలింగమూర్తి హత్య ఘటనపై సీఎం సీరియస్ కేసు సీఐడీకి!

### పూర్వాపరాలపై ముఖ్యమంత్రి ఆరా



హైదరాబాద్, ఫిబ్రవరి 20: మేడిగడ్డ బరాజ్ కుంగుబాటుపై కోర్టును ఆశ్రయిం చిన భూపాలపల్లి తాజా మాజీ కౌన్సిలర్ సరళ భర్త రాజలింగమూర్తి హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. హత్యా ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్‌గా స్పందించారు. గురువారం సీఎం పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి కేసు పూర్వాపరాలపై ఆరా తీశారు. హత్య కేసును ఛేదించేందుకు సీఐడీ విచారణకు సీఎం ఆదేశించే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బరాజ్ కుంగుబా టుపై 2023లో రాజలింగమూర్తి న్యాయపోరాటా నికి దిగారు. ఆయన కోర్టును ఆశ్రయించగా ఈ మేరకు కోర్టు నాటి మంత్రులు కేసీఆర్, హరీశ్ రావుతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థకు నోటీసులు జారీచేసింది. కేసు కోర్టులో కొనసా గుతుండగానే, బుధవారం సాయంత్రం రాజలింగమూర్తి అనూహ్యంగా హత్యకు గురయ్యారు. గుర్తుతెలియని దుండగలు ఆయన్ను కత్తులతో పొడిచి కిరాతకంగా హతమార్చారు. హత్యపై భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు రాజలింగమూర్తి హత్యను – మిగతా 2వ పేజీలో

## ఐఏఎస్‌లు ఇంతగా దిగజారారా?



ఒకప్పుడు అవినీతికి ఆమడ దూరం ఉండే ఐఏఎస్ లు.. ఇప్పుడు అందిన కాడికి దండుకుంటున్నారా?రాజకీయ నేతల తో అంటకాగుతూ వారు చెప్పిందానికల్లా తల ఆడిస్తున్నారా? ప్రభుత్వ భూములను కాపాడాల్సిన వారే..కబ్జాదారులకు వంత పాడుతున్నారా? పేదల సమస్యలు పరిష్కరించాల్సిన వారు.. పెద్దలకు జీహుజూర్ అంటున్నారా?తప్పును ఒప్పు చేయాల్సిన అధికారులు రాజకీయ నాయకుల ప్రాపకం కోసం ఒప్పును కూడా తప్పుగా మారుస్తున్నారా?.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. ఇటీవల మాజీ ఐఏఎస్ గోపాల కృష్ణనాయుడు రచించిన 'లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి' పుస్తకాన్ని ఆవిష్కరణ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఒక్క తప్పు చేయమంటే.. మూడు తప్పులు చేద్దామనేలా ఐఏఎస్‌ల వైఖరి ఉందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా వాడీవేడీగా చర్చ జరుగుతోంది.

రాజకీయ నేతల తీరు వల్లే తమలో కొంత మంది ఇలా మారారని కొందరు ఐఏఎస్ లు వ్యాఖ్యానిస్తుండగా.. అధికారుల తీరు వల్ల తాము ఇబ్బందులు పడాల్సి వస్తోందని కొందరు నాయకులు చెబుతుండడం గమనార్హం. కానీ, క్షేత్ర స్థాయిలో అటు అధికారులు, ఇటు రాజకీయ నేతలు మూకుమ్మడిగానే అక్రమాలకు పాల్పడుతున్నారన్న వాదన వినిపిస్తోంది. దీని ఫలితంగానే ఒక పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఓ వెలుగు వెలిగిన అధికారులు మరో పార్టీ అధికారంలోకి వస్తే కేసుల్లో ఇరుక్కోవడానికి, జైళ్లకు వెళ్లడానికీ కారణమవుతోంది. ఉన్నత స్థాయి అధికారులెవరూ ఆఫీసులు దాటి బయటకు రావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు పాఠశాలలు, హాస్టళ్లు, ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు చేసి హడలెత్తించిన కలెక్టర్.. గతంలో ఏ దినపత్రిక తిరగేసినా.. రెండు రోజులకోసారి ఇలాంటి వార్త కనిపించేది. కానీ, ఇప్పుడు గమనించారా.. అలాంటి వార్తలు భూతద్దం పెట్టి వెతికినా కనిపించడం లేదంటేనే పరిస్థితి ఎంతగా మారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని గాలికి వదిలేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కొందరు ఐఏఎస్ లు, ఐపీఎస్ ల ఆస్తులు వందల కోట్లు దాటాయంటే నమ్మగలరా?.. కానీ ఇది అక్షరాలా నిజం. చట్టంలోని లొసుగులను ఎలా వాడుకోవాలి? సులువైన పద్ధతిలో డబ్బులు ఎలా వస్తాయి? – మిగతా 2వ పేజీలో

## ఉన్నత విద్యపై కేంద్రం గుత్తాధిపత్యం

### యూజీసీ నిబంధనలు అభ్యంతరకరం

### రాష్ట్రప్రభుత్వాలకు స్వయం ప్రతిపత్తి ఉండాల్సిందే

### డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

### తిరువనంతపురం జాతీయ ఉన్నత విద్యా సమ్మేళానికి ప్రాతినిధ్యం




హైదరాబాద్, ఫిబ్రవరి 20: ఉన్నత విద్యపై కేంద్ర ప్రభుత్వం గుత్తాధిపత్యం చలాయిస్తున్నదని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. 'మీరు ఫుడ్ ఆర్డర్ చేయడానికి వీల్లేదు.. కానీ, మీరు బిల్లు చెల్లించాలి' అన్న తరహాలో యూజీసీ కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని మండిపడ్డారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో గురువా రం అక్కడి ప్రభుత్వం నిర్వహించిన జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో ఆయన తెలంగాణ ప్రతినిధిగా మాట్లాడారు. విద్య అనే అంశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరధిలోని ఉమ్మడి అంశమని, రెండు ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే సత్ఫలితాలు సాధించగలుగుతామని అభిప్రాయపడ్డారు. కానీ.. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆ దిశలో ఆలోచించడం లేదని విమర్శించారు. యూజీసీ కొత్త నిబంధనలు అభ్యంతరకరంగా ఉన్నాయని, వర్సిటీలకు నిధులు సమకూర్చడమే రాష్ట్రప్రభుత్వాల విధి అన్నట్లు నిబంధులు ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాష్ట్రాల్లో ఉన్నత విద్యపై నీలి నీడలు అలముకుంటాయని,– మిగతా 2వ పేజీలో

# కృష్ణా నీరు ఏపీ పాలు ఢిల్లీలో ధర్నా చేద్దామా?

(మొదటి పేజీ తరువాయి)

వాటా 512 టిఎంసీలు, కానీ ఇప్పటివరకు 657 టీఎంసీలు తరలిస్తే మీ నోరు పెగలదా? మిమ్మల్ని ఎన్నుకున్నది ఎందుకు? అని ప్రశించారు. గడిచిన 25 రోజుల్లోనే 60 టిఎంసీలు తరలించారన్నారు. సీఆర్పీఎఫ్ బలగాల చేతిలో ఉన్న ప్రాజెక్టు నుంచి ఏపీ ఇష్టారాజ్యంగా నీళ్లు తరలిస్తున్నదని చెప్పారు.' కేంద్రాన్ని అడుగవు, చంద్రబాబును అడుగవు.. వారిని అడిగే ధైర్యం సీఎం కు లేదు' అన్నారు. తెలంగాణకు 343 టీఎంసీల నీళ్లు రావాలని, కానీ ఈరోజుకు తెలం గాణ వాడుకున్నది 220 టీఎంసీలేనన్నారు. శ్రీశైలం, సాగర్‌లో కలిసి ఉన్న నీళ్లు 100 టీఎంసీలు మాత్రమేనన్నారు. యాసంగి పంటకు నీళ్లు ఇస్తామని కోట్లు పెట్టి పత్రికల్లో యాడ్స్ వేసుకున్నారని విమర్శించారు. సాగర్ ఎడమ కాల్వ కింద నల్లగొండలో లక్షా 45 వేల ఎకరాలు, సూర్యపేటలో 2లక్షల 35వేల ఎకరాలు, ఖమ్మంలో 2లక్షల పైగా ఎకరాలు, మొత్తంగా 6లక్షల 38వేల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నరని, నాలుగు తడుల నీళ్లు ఇస్తే గాని అక్కడ పంటలు పండవని తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యపేట, హైద్రాబాద్ తాగునీటికి నాగార్జునసాగర్‌పై ఆధారపడి ఉందన్నారు. ఇప్పటికైనా కండ్లు తెరవాలని, రైతుల పంటలు కాపాడాలంటే తక్షణం కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి ఏపీ జలదోపిడిని తక్షణం అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే సాగర్ కుడి కాల్వకు నీళ్లు విడుదల ఆపాలని, పోతిరెడ్డి పాడు ద్వారా తరలిస్తున్న నీటిని ఆపాలన్నారు. రెండు పార్టీలు తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. కాళేశ్వరం కూలి పోయిందని దొంగ ప్రచారం చేశారని, కాళేశ్వరంలో అనేక భాగా లు ఉన్నాయని, ఏడు బ్లాకుల్లో ఒక బ్లాకులో ఒక పియ్యర్ కుంగిందని, దాన్ని రిపేర్ చేయకుండా చోద్యం చేస్తున్నారన్నారు.

# అంతా మీ అసమర్థతే కుమ్మక్కు అయ్యారుగా?

(మొదటి పేజీ తరువాయి)

తాను కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు వివరిస్తే.. ఆయన సానుకూలంగా స్పందించినట్టు మంత్రి ఉత్తమ్ తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల విషయం లో పూర్తిగా వైఫల్యం చెందిన బీఆర్ఎస్ నేతలు పదేండ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ.. కనీసం టెలిమెట్రీకూడా ఏర్పాటుచేయలేక పోయారని మంత్రి ఆవేదన చెందారు. తద్వారా ఏపీ జల దోపిడీకి అప్పటి ప్రభుత్వ పెద్దలు సహకరించారని స్పష్టం చేశారు. పాలమూరు రంగారెడ్డి పూర్తిచేయలేదని, పదేండ్ల కాలంలో నీటి కేటాయింపులు సాధించలేదంటూ విరుచుకుపడ్డారు. కనీసం శ్రీశైలం, నాగార్జున సాగర్ రిపేర్లనుకూడా చేయలేదని తమ ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన తరువాత తామే ఆ పనులను చేపట్టి ముందుకు తీసుకెళుతున్నామని మంత్రి పేర్కొన్నారు.

**అప్పుడు ఏపీతో అలయ్ బలయ్ చేసుకున్నారు..**

కృష్ణా నదీ జలాలు ఆంధ్ర పాలకులు ఉల్లంఘనలను అతిక్రమించి దోచుకుపోతుంటే సహకరించిన పాలకులు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. టెలిమెట్రీ పరికరాలు అమర్చాలని చట్టంలో ఉన్న ప్పటికీ ఆంధ్రా పాలకుల నీటి దోపిడీకి సహకరించేందుకే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమర్చలేదని మంత్రి ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో బీఆర్ఎస్ పాలకులు చేసిన అప్పులు.. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రానికి పెనుభారంగా పరిణమించాయని మంత్రి మండిపడ్డారు.

**నీటి కేటాయింపుల కోసం చర్చలు..:** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం గోదావరి జలాల నుంచి 67 టీఎంసీల కేటాయింపును వేగవంతం చేశామని, సమ్మక్క, సారక్క ప్రాజెక్ట్ కోసం 44 టీఎంసీల నీటి కేటాయింపు కోసం చర్చలు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. సమ్మక్క, సారక్క ప్రాజెక్ట్‌పై ఛత్తీస్‌గఢ్‌తో ఎన్‌వోసీ కోసం కార్యదర్శి తో సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు.

**అపెక్స్ కౌన్సిల్ సమావేశం వాయిదాతో.. రాయలసీమ లిఫ్ట్‌కు టెండర్లు..**

అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయడం ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (ఆర్ఎల్ఐఎస్) కోసం టెండర్లను పిలవడానికి అనుమతించిందని మంత్రి ఆరోపించారు. కేసీఆర్.. అప్పటి ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిల మధ్య రహస్య ఒప్పందం కుదిరిన కొన్ని రోజు ల తరువాతే ఆర్ఎల్ఐఎస్ ప్రాజెక్టుకు ఆమో దం లభించిందని మంత్రి తెలిపారు. తెలంగాణలో సహజంగా ప్రవహించే 7 టీఎంసీల కృష్ణా నీటిని కోల్పోయింది. కానీ ఆంధ్రప్రదేశ్‌కు శ్రీశైలం నుంచి రోజుకు 8 టీఎంసీల నీటిని తీసుకునేందుకు అనుమతి లభించింది అని మంత్రి ఉత్తమ్ వివరించారు.

**మంత్రితో కేఆర్ఎంబీ ఛైర్మన్ భేటీ..:** ఇదిలా ఉండగా.. గురువారం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్‌జైన్ జలసౌధలో భేటీ అయ్యారు. పలు అం శాల పై వారు చర్చించారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాలను సమానంగా పంచేలా కేఆర్ఎంబీ క్రియాశీలకంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా మంత్రి డిమాండ్ చేశారు. కృష్ణా నది జలాలను తెలంగాణలో రబీ సీజన్‌లో సాగు భూములకు అందించేలా చూడాలనికూడా ఉత్తమ్ ఈ సందర్భంగా కేఆర్ఎంబీ ఛైర్మన్‌ను కోరారు.

# రాజలింగమూర్తి హత్య ఘటనపై సీఎం సీరియస్ కేసు సీఐడీకి!

(మొదటి పేజీ తరువాయి)

పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ హనుమంత రావుతో పాటు ఇతర నేతలూ వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు.

**హత్య వెనుక వారి హస్తం: మంత్రి కోమటిరెడ్డి**

రాజలింగమూర్తి హత్యవెనుక మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హస్తం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. పోలీసుల దర్యాప్తులో అన్ని విషయాలు వెలుగులో కి వస్తాయన్నారు. రాజలింగమూర్తి హత్యను సీజే సుమోటోగా తీసుకుని విచారించాలని డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్యే పరామర్శ:** భూపాలపల్లిలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి గురువారం ఉదయం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేరుకున్నారు. రాజలింగమూర్తి మృతదేహానికి నివాళి అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. హత్య కేసుపై ఆయన ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలతో చర్చించినట్లు తెలిసింది.

**నిందితులెవరైనా వదిలిపెట్టం: డీఎస్పీ సంపత్‌రావు**

రాజాలింగమూర్తి హత్య వెనుక ఎంతటి వారున్నా వదిలిపెట్టబోమని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. హత్య కేసులో ఇంకా ఎవరినీ కస్టడీలోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని, భూతగాదాలతోపాటు ఇతర కోణాల్లోనూ దర్యాప్తును వేగవంతం చేశామన్నారు. నిందితులను పట్టుకునేందుకు ఇప్పటికే ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని స్పష్టం చేశారు.

**హత్య వెనుక సుపారీ? ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**

మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ భర్త రాజలింగమూర్తి హత్య సుపారీ ఉందని తాము అనుమానిస్తున్నామని, హత్యను కాంగ్రెస్ ఖండిస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం ప్రకటిం చారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం హత్యను సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేయిస్తున్నదన్నారు. ఆ బాధ్యతలను సీబీ సీఐడీకి అప్పగిస్తే బాగుంటుందన్నారు. హత్యా రాజకీయాలు రాష్ట్రానికి ఎంతో చేటు చేస్తాయని అభిప్రాయపడ్డారు. దర్యాప్తు అధికారులు త్వరలో కేసును ఛేదిస్తారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీచర్ ఎమ్మెల్సీ బరిలో.. మల్క కొమురయ్య దూకుడు

**వాయిస్ టుడే (కరీంనగర్ ప్రతినిధి)**



మల్క కొమురయ్య.. బీజేపీ మద్దతుతో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన.. ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. టీచర్ల సంఘాలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల మద్దతు కూడగట్టుకుని మిగతా అభ్యర్థుల కన్నా ముందంజలో నిలుస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ – కరీంనగర్ – నిజామాబాద్ – మెదక్ జిల్లాల బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిబరిలో 15 మంది ఉన్నారు. ఈ ఎన్నిక కొత్త 15జిల్లాల పరిధిలో జరగనుండగా.. మొత్తం 27,088మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. బీజేపీ తరఫున మల్క కొమురయ్య, పీఆర్‌టీయూ నుంచి వంగ మహేందర్‌రెడ్డి, టీపీటీఎఫ్, యూటీఎఫ్, యూఎస్పీసీ సంఘాల మద్దతుతో సంగారెడ్డికి చెందిన అశోక్‌కుమార్, ఎస్టీయూ, మోడల్ స్కూల్, కేజీబీవీ, సీపీఎస్ సంఘాల మద్దతుతో ప్రస్తుత ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పోటీ పడుతున్నారు. వీరిలో మల్క కొమురయ్య, వంగ మహేందర్ రెడ్డి, కూర రఘోత్తం రెడ్డి మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. మల్క కొమురయ్య సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయినా స్వయంకృషితో ఒక విద్యావేత్తగా ఎదిగారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ గా38,000 మందికి పైగా విద్యార్థుల జీవితాలను మార్చి, నాణ్యమైన విద్యా ప్రమాణాలను నెలకొల్పారు. ఆయన సారథ్యంలో శాలివాహన గ్రూప్ ఉన్నత ప్రమాణాలకు చిహ్నంగా మారింది. టీచింగ్, నాన్–టీచింగ్ రంగాల్లో వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చారు విద్య, ఆరోగ్య రంగాలలో ఎనలేని సేవ చేశారు. ఉత్తర తెలంగాణకు చెందిన వ్యక్తి కావడం, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అండదండలు ఉండడం.. కొమురయ్యకు బాగా కలిసి వచ్చిందన్న వాదన వినిపిస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తున్న ఆయన.. తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రత్యర్థులకు కొన్ని పార్టీలు పరోక్షంగా మద్దతిస్తున్నా.. అవేమీ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతున్నారు. ఎక్కడ ప్రచారానికి వెళ్లిన బీజేపీ నేతలను కలుస్తూ.. మద్దతు కూడగట్టుకున్నారు. తనది మభ్యపెట్టే వైఖరి కాదని చెబుతున్న కొమురయ్య.. టీచర్ల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని ఘంటాపథంగా చెబుతున్నారు. వేతనాలు, సెలవులు, ఇతర సౌకర్యాలపై ప్రతి వేదికపైనా డిమాండ్ వినిపిస్తున్నారు. మహిళా ఉపాధ్యాయుల విషయంలోనూ ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నారు. తనను గెలిపిస్తే సర్వీస్ రూల్స్ వంటి అంశంలోనూ కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తానని భరోసా ఇస్తున్నారు. ఈ క్రమంలో వివిధ జిల్లాలకు ప్రచా రానికి వెళ్తున్న కొమురయ్యకు టీచర్ల నుంచి అనూహ్య మద్దతు లభిస్తోంది. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం కొమురయ్యను గెలిపించాలంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. టీచర్ల సమస్యలపై తన వాణి వినిపించగల విద్యావేత్త కొమురయ్య అని పేర్కొన్నారు. మరోవైపు.. మల్క కొమురయ్యను గెలిపించుకునేందుకు తన సొంత నియోజకవర్గంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం చెమటోడుస్తున్నారు. టీచర్ ఎమ్మెల్సీని గెలిపించుకోవడం ద్వారా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని నిరూపించవచ్చని, అదే సమయంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ ప్రభావం ఉంటుందని సంజయ్ భావిస్తున్నారు. ఏదేమైనా.. టీచర్ల అండ, సంఘాల మద్దతుతో మల్క కొమురయ్య గెలిచే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌వి తెరచాటు నాటకాలు

**బీఆర్ఎస్ దోపిడీ వారసత్వాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్**

**హామీల అమలులో ప్రభుత్వం దారుణంగా విఫలం**

**రాహుల్, రేవంత్‌రెడ్డికి దమ్ముంటే అశోక్‌నగర్ లైబ్రరీకి రావాలి**

**కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలవి తెరచాటు నాటకాలని, ఆ రెండు పార్టీలు వచ్చి ఓట్లడిగితే ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాలు నమ్మే స్థితిలో లేరని, ఇప్పటికే అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ రాష్ట్ర ఖజానాను కొల్లగొడితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అదే పంథాను అనుసరిస్తున్నదని, వారి వారసత్వాన్నే వీరు కొనసాగిస్తున్నా రని కిషన్‌రెడ్డి ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో గురువారం బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల్లో మోసపూరిత హామీలిచ్చి గెలి చాక వాటిని అమలుచేయలేక ప్రజలను కాంగ్రెస్ మభ్యపెడుతుందని ఆరోపించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పి ఎన్నికల ప్రచారసభల్లో ఊదరగొట్టిన రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డికి దమ్ముంటే అశోక్‌నగర్ సెంట్రల్ లైబ్రరీకి వచ్చి నిరుద్యోగులకు ఆ సమాచారం చెప్పాలన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ గెలవడం తథ్యమని జోస్యం చెప్పారు.

**దోపిడీ పెరిగింది..** రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల దోపిడీ దౌర్జన్యాలు పెరిగాయని కిషన్‌రెడ్డి అన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వం 317 జీఓ తెచ్చి ఉద్యోగులను ఇబ్బంది పెట్టి మూడు డీఏలను ఎగ వేస్తే.. ఏడాదిలో కాంగ్రెస్ రెండు డీఏలకు ఎగనామం పెట్టిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చే స్థితిలో లేకపోవడం దారుణమన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఐటీ స్లాబ్‌లను పెంచి మోదీ ప్రభుత్వం మధ్య తరగతి కుటుంబాలను ఆదుకుందన్నారు. భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగం హత్యను ఆయన తీవ్రంగా ఖండించారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షపడేలా చూడాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు బూర నర్సయ్యగౌడ్, కాసం వెంకటేశ్వర్లు, దాసరి మల్లేశం, వట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 25, 26 తేదీల్లో బయో ఆసియా -సదస్సు

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** హెల్త్ టెక్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ఈ నెల 25, 26 తేదీల్లో బయో ఆసియా – 2025 సదస్సును హైదరాబాద్‌లోని హెఐసీసీలో అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గురువారం ఆయన ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది ఏఐ –ఆధారిత ఆరోగ్య సంరక్షణ పరివర్తన, లైఫ్ సైన్సెస్‌లో ఆవిష్కరణలు, డేటా ఇంటర్ ఆపరేబిలిటీ, క్లినికల్ ట్రయల్స్‌లో భారత్ పాత్ర తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. ఈ వేదిక ద్వారా జీవవైవిధ్య, ఫార్మా రంగాలకు చెందిన జాతీ య, అంతర్జాతీయ నిపుణులు, ఆవిష్కర్తలను ఒకేచోటుకు చేర్చే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. దేశీయ, విదేశీ మార్కెట్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో ఉన్న అవకాశాలు, సవాళ్లను ఈ సదస్సులో ప్రత్యేకంగా చర్చిస్తామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, క్వీన్స్‌ల్యాండ్ గవర్నర్ డాక్టర్ జెన్నెట్ యంగ్, జీ షెర్పా అమితాబ్‌కాంత్, అమ్జెన్ చైర్మన్, సీఈవో రాబర్ట్ ఏ బ్రాడ్‌వే, జీనోమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్ ఈడీ ప్రొఫెసర్ పాట్రిక్ టాన్, మెడ్ ట్రానిక్ సీటీవో డాక్టర్ కెన్ వాషింగ్టన్, మిల్టెని బయోటెక్ ఎండీ డాక్టర్ బోరిస్ తదితరులు పాల్గొంటారన్నారు. ఈ నెల 25న జరుగబోయే సీఈవో కాన్ క్లేవ్‌లో ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ చైర్మన్ సతీశ్‌రెడ్డి, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ చైర్మన్, ఎండీ డాక్టర్ కృష్ణ ఎల్లా, లారస్ ల్యాబ్స్ సీఈవో డాక్టర్ సత్యనారాయణ చావా, నోవార్టిస్ అప్మా ప్రాంత చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సీజర్ కాన్సెప్షన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు, జీఎం విన్సెల్ టక్కర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.



# ఉన్నత విద్యపై కేంద్రం గుత్తాధిపత్యం

(మొదటి పేజీ తరువాయి)

స్వయం ప్రతిపత్తి లేకుండా ఏ రాష్ట్రమూ నాణ్యమైన విద్య అందించ లేదని వాపోయారు. రాష్ట్రాలు ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనప్పుడు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా రాష్ట్రాలకు సహకరించాలని కోరారు. వర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం, సెర్చ్ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగించడమేంటని ప్రశ్నించారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశ పరీక్ష తప్పనిసరి చేయడంతో వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారని అన్నారు. ఈ విధానం కార్పొరేట్, ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తుందని, పేద, మధ్యతరగతి వర్గాల యువతకు మేలు చేయదన్నారు. తమ ప్రభుత్వం వచ్చే జాతీయ ఉన్నత విద్యా సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు.

**విద్యకు ప్రాధాన్యం..** తెలంగాణ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమి స్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నామని, తద్వారా వెనుకపడి వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. యువతలో నైపుణ్యాలు మెరుగుపరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని నిర్మిస్తున్నామని, సాంకేతిక కోర్సుల్లోనూ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. విద్యా రంగంలో డిజిటల్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని వివరించారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు బోర్డు పరీక్షలతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు వీలుగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చొరవతో రాష్ట్రంలో విద్యార్థుల నమోదు నిష్పత్తి 40 శాతానికి పెరిగిందని, జాతీయ స్థాయిలో సగటు 28.4 శాతం నమోదైందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేరళ సీఎం పినరయి విజయన్, ఆ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్.బిందు, కర్ణాటక మంత్రి సుధాకర్ అవారేతో పాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.

# ఐఏఎస్‌లు ఇంతగా దిగజారారా?

(మొదటి పేజీ తరువాయి)

ఏ కాంట్రాక్టర్‌ను బెదిరించాలి? ఏ వ్యాపారిని ఒప్పించాలి?.. ఇలా ప్రతి దానికీ ఒక లెక్క ఉంటుందంటే ఆశ్చర్యంగా ఉంది కదూ. మరి అలాంటి నైపుణ్యం ఉన్న ఐఏఎస్ లనే నేటి మంత్రులు ఆచితూచి ఎంచుకుంటున్నారు. తమ శాఖలో చీమ చిటుక్కుమన్నా తెలిసిపోయేలా వ్యవస్థను రూపొందించుకుంటున్నారు. ఇదంతా నాణేనికి ఒక వైపు అయితే.. మరో వైపు నిజాయితీతో పని చేసే వారికి కనీస గౌరవం దక్కడం లేదని కొందరు ఐఏఎస్ లు వాపోతున్నారు. నిజాయితీ, చట్టం, న్యాయం అంటే.. మంచి పోస్టింగ్ కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూల్స్ ప్రకారం పని చేసే అధికారులు తమకు అవసరం లేదని కొందరు నేతలు నిర్మొహమాటంగా చెబుతున్నారని పేర్కొంటున్నారు. ఏ విషయమైనా కాదంటే చీవాట్లు... కుదరదంటే బదిలీ... అన్నట్టుగా పరిస్థితి ఉందని వాపోతున్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజాప్రతినిధుల సిఫారసులతోనే బదిలీలు, పదోన్నతులు ఇచ్చిన సందర్భాలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే తీరు కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో అసంతృప్తి

**ఆరు గ్యారెంటీలపై ప్రజలు నిలదీస్తుంటే ఏం చెప్పాలో అర్థం కాని పరిస్థితి వారిది: కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 20: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలోని టాప్–5 మంత్రులు తప్ప మిగిలిన ఎమ్మెల్యేలందరూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రజలు నిలదీస్తుంటే ఏం చెప్పాలో అర్థంగాక, ఆ పార్టీ ఎమ్మెల్యేలు రహస్య సమావేశం పెట్టుకున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం ఐదేళ్లు ఉండాలని కోరుకుంటున్నామని.. అయితే, ఎప్పుడైనా ఏమైనా జరగొచ్చని సంచలన వ్యాఖ్యలు చేశారు. 'వారం పదిరోజుల కిందట జరిగిన హోటల్ మీటింగే కాదు.. నిన్నగాక మొన్న ఫాంహౌసలో కూడా 10 మంది ఎమ్మెల్యేలు సమావేశమయ్యారట' అని సంజయ్ చెప్పారు.

# మహిళా సాధికారతతోనే ఆర్థిక పరిపుష్టి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**ఆడపిల్లల "బంగారు" భవిష్యత్తు, ఆర్థిక సాధికారతకై పనిచేస్తున్న "మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్" యాజమాన్యానికి నా అభినందనలు**



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(వాయిస్ టుడే): బహదూర్ పల్లిలోని కెఎం.పాండు ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కాలేజ్ ఆవరణలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రాం" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై 337 మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26.72 లక్షల రూపాయల విలువగల స్కాలర్ షిప్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సంధర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని, ఆడపిల్ల విద్యాభివృద్ధితోనే కుటుంబం ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుందని నమ్మి ఆడపిల్లల విద్యకై జాతీయ స్థాయి స్కాలర్ షిప్ కార్యక్రమాన్ని మహిళల సాధికారతకై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 95,000 మందికి స్కాలర్ షిప్పులను అందించడం, నేడు మరో మారు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలోని 337 మంది విద్యార్థినులకు 26.72 లక్షల రూపాయలను స్కాలర్ షిప్ రూపంలో అందించడం అత్యంత అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఆడపిల్లల విద్యాభివృద్ధికై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపట్టే ప్రతి కార్యక్రమానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ జోనల్ హెడ్ షణీబ్.కె, కూకట్ పల్లి స్టోర్ మేనేజర్ మహమ్మద్ ఇర్ఫాన్, కె.పి.హెచ్.బి స్టోర్ మేనేజర్ శ్రీనివాస్. కెఎన్, మార్కెటింగ్ హెడ్ రాకేష్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జాయిన్ సెక్రెటరీ డాక్టర్ ఆర్. జోత్స్న రాణి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ మైమూన్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగేంద్రరావు, కూకట్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటయ్య, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మల్లేష్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్,మైసిగారి శ్రావణ్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.



## మీ సమస్యలు ఏదున్న పూర్తి చేసే బాధ్యత నాది

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్ 20 ఫిబ్రవరి (వాయిస్ టుడే) : సంతోష్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్.వి. సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ (మణికొండ) రామకృష్ణా రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎం.వి. సుబ్బారెడ్డి-శ్రీ వెంకటేశ్వర కాలనీ వైస్ ప్రెసిడెంట్, కె. రవీందర్ రెడ్డి - పయనీర్ కాలనీ ప్రెసిడెంట్, కుమార్-డైరెక్టర్ మార్కెటింగ్ కమిటీ నార్సింగి, ఇతర కౌన్సెలర్లు కూడా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ను అధికారిక సమావేశం కోసం ఆయన నివాసంలో కలిశారు. సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్ల విస్తరణ, మౌలిక సదుపాయాల మెరుగుదల, నివాస కాలనీలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన నాయకులు మీడియాతో మాట్లాడుతూ మండలానికి సంబంధించి కొనసాగుతున్న సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సమావేశంలో వివిధ కాలనీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నల్లకుంట శ్రీ చైతన్య విద్యార్థుల విజయ ప్రభంజనం

**కుటుంబ విలువలు తెలియజేసే 'ఫ్యామిలీ బ్లూమ్స్**



హైదారాబాద్: ఫిబ్రవరి 20బీ( వాయిస్ టూ డే) శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం విద్యతో పాటు విలువలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేసే ఫ్యామిలీ బ్లూమ్స్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మానవుడు సంఘజీవి. కాబట్టి సమాజంలో మనం ఒక గొప్ప వ్యక్తిగా ఉన్నతంగా గౌరవించబడాలంటే దీనికి మూలకేంద్రం కుటుంబం మరియు పాఠశాలలు కూడా అని తెలియచేస్తూ గురువు ముఖతా విద్యతో పాటు విలువలను అభ్యసించడం వాటిని పాటించడం అతిముఖ్యమైన అంశం. ఒక దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్ణయించబడుతుంది అనడం ఎంత వాస్తవమో, నేటి బాలలే రేపటి పౌరులు అనడం కూడా అంతే వాస్తవం కాబట్టి చదువుతో సంస్కారం, విలువలు నేర్పించడంలో శ్రీ చైతన్య పాఠశాల ముందుంటాయనడానికి నిదర్శనమే ఈ 'ఫ్యామిలీ బ్లూమ్స్" కార్యక్రమం అని జోన్ ఎ.జి.యం. నూర్ ముహమ్మద్ ఆలీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో-ఆర్డినేటర్ పుల్లారావు, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవేశన్ అకాడమిక డీన్ నీలగిరి, ఇంచార్జులు రవి, మురళీ, నీరజ మరియు ఇతర ఉపాధ్యాయబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆదానీ కోసం దేశాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్న మోడీ చర్యలు దుర్మార్గం

**కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు**



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(వాయిస్ టుడే): భారతదేశాన్ని లూటీ చేస్తున్న ఆదానీపై అమెరికాలో నమోదైన అవినీతి, లంచం కేసులో తప్పించడానికే మోడీ ఇటీవల అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో సమావేశం అయ్యాడని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం నేడు షాపూర్ నగర్ ఏఐటీయూసీ పొట్లూరి నాగేశ్వర్రావు భవన్ లో జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కూనంనేని సాంబాశివారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు.మాట్లాడుతూ మోడీ అమెరికా వెళ్లి ట్రంపును కౌగిలించుకోవడం ధృతరాష్ట్ర కౌగిలిగా మారిందని కేవలం వ్యాపారస్తుల కోసం వెళుతున్నాడే కానీ అమెరికాను భారతదేశ పౌరులను సంకెళ్లు వేసి పంపిస్తుంటే కనీసం ఖండించకుండా ట్రంప్ ని పొగడడం మోడీకే చెల్లిందని, మోడీ విధానాల వల్ల భారతీయులకు అవమానకరంగా మారిందని, అదేవిధంగా దేశంలో మోడీ మత రాజకీయాల వల్ల ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోయాయని, అంతేకాకుండా కుటుంబ సభ్యులను కూడా విడదీసి పరిపాలన సాగిస్తున్నాడని ఇలా కేవలం తన పదవి కోసం అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని, దీనిని కమ్యూనిస్టులు ప్రతిఘటిస్తారని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కేసీఆర్ కమ్యూనిస్టుల గురించి నిన్న మాట్లాడడం సిగ్గు చేటని,ఫామ్ హౌస్ లో ఉండి ప్రజాస్వామ్యం పై చిత్తశుద్ధి లేని కెసిఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి గాని కమ్యూనిస్టుల గురించి మాట్లాడే హక్కు లేదని ముందుగా తనని ఎన్నుకున్న ప్రజల కోసం ప్రతిపక్ష నాయకునిగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ అవలంబించిన విధానాలనే అవలంబిస్తున్నారని ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేస్తుందని, వెంటనే ఆర్టీసీ కార్మికుల యూనియన్లను పునరుద్ధరించి ఎన్నికల నిర్వహించి ప్రజాస్వామ్యత వాతావరణాన్ని కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ వదిలిన చొక్కాలను తొడుక్కొని అనేక నిర్ణయాలు తీసుకుంటుందని కావున వెంటనే అటువంటి విధానాలను సమీక్షించుకొని కమ్యూనిస్టులు సూచించిన విధంగా ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇదే విధమైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కమ్యూనిస్టులు కచ్చితంగా పోరాడుతారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సీపీఐ ఏర్పడి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్రం యొక్క అన్ని జిల్లాలలో, మండలాలలో, గ్రామాలలో పార్టీని పునర్నిర్మాణం కోసం మహాసభ నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో ఖమ్మంలో ఐదు లక్షల మందితో అతిపెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ ప్రాంతంలో కుత్బుల్లాపూర్ లో జగద్గిరిగుట్ట ప్రాంతంలో 3000 ఎకరాలను 25వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాలను పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని, అదే ఒరవడిని కొనసాగిస్తూ నేడు కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కొరకు సిపిఐ చేసిన పోరాట ఫలితంగా 25 ఎకరాలను కేటాయించడం జరిగిందని, పరికిచెరువు పరిరక్షణ కొరకు చేసిన ఉద్యమం వల్ల హైడ్రాధికారులు చెరువును పరిరక్షించడానికి చర్యలు మొదలుపెట్టారని ఇవి సిపిఐ సాధించిన ఫలితాలని, రానున్న రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కొరకు, గురుకుల పాఠశాలల కొరకు ఉద్యమిస్తామని, గాజులరామారంలో.అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి కూడా సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. మేడ్చల్ జిల్లాలో కూడా రాబోవు స్థానిక ఎన్నికల్లో పార్టీని నిలబెట్టి అనేక స్థానాలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పతాకాన్ని కార్యాలయం ఎదురుగా ఆవిష్కరించడం జరిగింది. సమావేశానికి ముందు ప్రజా ఉద్యమాలలో అమరులైన వారికి సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి.ఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ యూసుఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్,ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసు రత్నం, జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, స్వామి, శంకర్, వెంకట్ రెడ్డి, కల్లూరు ధర్మేంద్ర, జె. లక్ష్మీ, మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు సత్య ప్రసాద్, బాలరాజ్, శ్రీనివాస్,లొట్టి ఈశ్వర్, జయచంద్ర, లక్ష్మీ నారాయణ, సహదేవ్, నరేంద్ర ప్రసాద్, ప్రమీలా, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## సిరిపురం యాదయ్యకు నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి

**కొత్తపేటలో ఘనంగా తెలంగాణ అమరుడు సిరిపురం యాదయ్య వర్ధంతి వేడుకలు**

ఎల్బీనగర్, వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన సిరిపురం యాదయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ మలిదశ అమరుడు సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ కొత్తపేట చౌరస్తాలో ఉన్న సిరిపురం యాదయ్య విగ్రహానికి విక్టోరియా మెమోరియల్ అనాథ విద్యాలయానికి చెందిన విద్యార్థులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎంతోమంది అమరులయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాల సాధన కోసం యువత నడుం బిగించాలని కోరారు. అంతకుముందు కార్యక్రమ నిర్వాహకులు సిల్వేరు వెంకట్ గౌడ్, ఆరుట్ల వేణు తదితరులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విక్టోరియా మెమోరియల్ అనాథ విద్యాలయానికి చెందిన వందలాదిమంది విద్యార్థులతో పాటు, విక్టోరియా మెమోరియల్ అనాథ విద్యాలయం ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శివప్రసాద్, తెలంగాణ ఉద్యమకారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## నియమితులైన వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ (టీపీసీసీ ) అధ్యక్షులుగా కావాలి గోపాల్ ముదిరాజ్ మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ (టీపీసీసీ ) జనరల్ సెక్రటరీ గా కర్కల ఉపేందర్ రెడ్డి నియమితులైన సందర్భంగా . ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు . అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఎన్.టి.ఆర్ నగర్ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషిచెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆమంచి శ్రీహర్ష, కాలనీ అధ్యక్షులు రెడ్డిపల్లి సుధాకర్,ఉపాధ్యక్షులు లక్ష్మి, కాలప్ప,ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్,కోశాధికారి బైపునేని మోహన్, ,ప్రశాంత్ కుమార్,కోటేష్ యాదవ్, ప్రవీణ్ చారి పాటు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలో 'నల్లకుంట" శ్రీ చైతన్య విద్యార్థుల విజయ ప్రభంజనం

హైదారాబాద్ : ఫిబ్రవరి 20బీ(వాయిస్ టూ డే) నల్లకుంట శ్రీ చైతన్య పాఠశాలలో క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఇంతటి ఘన విజయాన్ని సాధించి, బ్రాంచు పేరును పతాక స్థాయిలో నిలబెట్టిన ప్రతి విద్యార్థిని అభినందించారు. ఉత్తమ ఫలితాలలో 22 నగదు పురస్కారాలు, 78 మెడల్స్, 79 మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. ఇంతటి ఖ్యాతిని సాధించిన విద్యార్థులందని జోన్ ఎ.జి.యం. నూర్ మహమ్మద్ ఆలీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జినల్ కో- ఆర్డినేటర్ పుల్లారావు, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్, అకాడమిక్ డీన్ నీలగిరి, సి,ఎం,పి.యల్ మరియు ఐ.పి.యల్ ఇంచార్జులు రవి, మరళీ, నీరజ మరియు - ఉపాధ్యాయ బృందం పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఈ నెల 24న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు**

**సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్...**

**ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. జర్నలిస్టులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య గత కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ పై నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు,కార్యవర్గ సభ్యులు ఆయా అంశాలపై దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలతో పాటు తక్షణం పరిష్కరించాల్సిన పలు అంశాలపై పై సమావేశంలో చర్చించి తీర్మానాలు చేశారు. సమావేశం ఆమోదించిన తీర్మానాలను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య గురువారం మీడియాకు విడుదల చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న,మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పరిష్కారాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించిందని తెలిపారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూపరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదనీ,దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదనివాఖ్యానించారు.జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి కొత్త ప్రభుత్వానికి ఏడాదిగా సమయం ఉన్నా, ఇంత వరకు పరిష్కరించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**25 నుంచి సభ్యత్వ నమోదు**

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సమావేశం తీర్మాణం చేసింది.అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు జరుగుతుందని, జర్నలిస్టులంతా ఐక్యత, హక్కుల సాధన కోసం ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి భవిష్యత్తు కార్యాచరణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత అన్ని జిల్లాల ఫెడరేషన్ మహాసభలు నిర్వహించాలని, మార్చి 29న రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరపాలని సమావేశం నిర్ణయించినట్లు వారు తెలిపారు. సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్,గుడిగ రఘు, కొప్పు నిరంజన్, విజయానంద్, కోశాధికారి రాచమల్ల వెంకటేశ్వర్లు,కార్యదర్శులు సలీమా, తన్నీరు శ్రీనివాస్, కర్రా అనిల్ రెడ్డి, ఈ. చంద్రశేఖర్, జగదీష్,రాజశేఖర్, మానిక్ ప్రభు, నవీన్,కార్యవర్గ సభ్యులు మణిమాల, కె. పాండురంగారావు, నాయిని శ్రీనివాస రావు పి నాగవాణి, పరిపూర్ణం, రమేష్, మధుకర్,తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేకానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక

**– రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసి, ఈ నెల 23 న నిర్వహించే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ లతో పాటు ఆలయ ఈవో, అర్చకులు ఆహ్వాన పత్రికను అందించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఈ సందర్భంగా వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాట్లాడుతూ బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోయ గోవిందమ్మ అలియాస్ జ్యోతి నియామకం

**– మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోయ గోవిందమ్మ అలియాస్ జ్యోతి నియామక పత్రాన్ని అందుకున్నారు. గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీలో మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా నుంచి మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన బోయ గోవిందమ్మ అలియాస్ జ్యోతి కి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసినందుకు పనితీరును గుర్తించి మహిళల చైతన్యపరిచి,రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో జాతీయ అధ్యక్షురాలు అలకలాంబ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు పిలుపుమేరకు రాష్ట్రంలో జరుగుతున్న మహిళల సమస్యలపై టిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలపై అనేక పోరాటాలు నిర్వహించినందులకు, మహిళలను చైతన్యపరిచి అత్యధిక మెంబర్షిప్ నమోదు చేయించినందుకు పార్టీ కార్యక్రమాలపై చురుకుగా పాల్గొన్నందుకు గురువారంరోజు గాంధీభవన్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోయ గోవిందమ్మ కి రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు గ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బోయ గోవిందమ్మ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయిలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మహిళా కార్యకర్తలకు నిరంతరం వెన్నంటుండి మా ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ మా అధ్యక్షురాలు సునీత రావు సహకారంతో మహిళలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుటకు తను వంతు కృషి చేస్తానని హామీ ఇస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను మహిళా విభాగం చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు.



## ప్రతివారు వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించాలి

**దేశంలో చేనేత వస్త్ర రంగం ఎంతో అభివృద్ధి చెందింది**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): వస్త్ర రంగానికి ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద పీట వేస్తున్నారని, ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలను ధరించి ఖాదీ చేనేత వస్త్ర అభివృద్ధికి పాటుపడాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం రోజు ఆర్టిసి క్రాస్ రోడ్ లో తమిళనాడు రాష్ట్రానికి చెందిన కో అపెక్స్ వస్త్ర షోరూంను తమిళనాడు హాండ్లూమ్ టెక్స్టైల్స్ మినిస్టర్ ఆర్ గాంధీ, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. భారత దేశంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత వస్త్ర రంగం ఎంతో అభివృద్ధి చెందిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రపంచ దేశాలకు చేనేత రాష్ట్రంగా పేరు పొందిన తమిళనాడు నుండి వస్త్రాలను ఎగుమతి చేయడం జరుగుతుందని తెలిపారు. కో అపెక్స్ ద్వారా ఖాది వస్త్రాలను ప్రజలు కొనుగోలు చేసి ప్రతి ఒక్కరు ధరించడం వల్ల చేనేత కొనుగోలు పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, స్థానిక కార్పొరేటర్ పావని, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ గౌడ్, మద్దూరి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## ఓయూలో సిరిపురం యాదయ్య 15వ వర్ధంతి

**ఓయు ఎన్సిసి గేట్ వద్ద సిరిపురం యాదయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): మలిదశ తెలంగాణ పోరాట అమరవీరుడు సిరిపురం యాదయ్య 15వ వర్ధంతి కార్యక్రమాన్ని ఉస్మానియా యూనివర్సిటీలోని ఎన్సిసి గేట్ వద్ద సిరిపురం యాదయ్య స్మారక సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై యాదయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్మారక సమితి ఛైర్మన్ తాటికొండ వెంకట రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా కొనసాగుతున్న ఉద్యమంలో సిరిపురం యాదయ్య ఆత్మార్పణ చేసుకొని ఉద్యమానికి మరింత ఊపిరి పోసారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉస్మానియా యూనివర్సిటీ ఎన్సిసి గేట్ వద్ద సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్సిసి గేట్ ను సిరిపురం యాదయ్య గేటుగా, ఆ మార్గాన్ని యాదయ్య మార్గంగా నామకరణం చేయాలని కోరారు. కార్యక్రమంలో కో కన్వీనర్ సిరిపురం ఉపేందర్, ఎస్. నర్సింగ రావు, పి. హరి, పుట్ట పాండు రంగయ్య, ప్రశాంత్, జయ సింహ, రాజు నేత, శ్రీకాంత్, గోవర్ధన్, బి. జగదీష్, బి. నీరజ, డా.సమత తదితరులు పాల్గొన్నారు.




## ఏడవ గ్యారంటీ గా స్వేచ్ఛ, ప్రజాస్వామిక హక్కులను కల్పించాలి

**ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి...**

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆద్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారంటీల హామీలన్నింటినీ అమలు చేస్తూ ఏడవ గ్యారెంటీ గా ప్రజాస్వామిక హక్కులు స్వేచ్ఛను కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వరకు న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పేరిట భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ధర్నా చౌక్ లో సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జేవి చలపతిరావు, కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు లు హాజరై మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలు పక్కా ఇండ్లు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, 15 నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని, రైతు భరోసా, రైతు బీమా, రైతు కూలీలకు ఇస్తామన్న 12,000 వెంటనే ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో సర్కార్ పై అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన అసంతృప్తిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి నిర్దిష్టమైన కార్యచరణను ప్రజల ముందు ఉంచాలని కోరారు. ప్రజాపాలన పేరుతో దరఖాస్తు చేసుకున్న మళ్లీ మీ సేవలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఎందుకొస్తుందని ప్రశ్నించారు.

## ఇండియాలో ఇప్పుడేం చేయాలి..పుస్తకావిష్కరణ



సికింద్రాబాద్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి) : రచయిత సాదు మాల్యాద్రి రచించిన ఇండియాలో ఇప్పుడేం చేయాలి అనే పుస్తకం గురువారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ సభకు బుద్దిస్ట్ టి. సంజీవ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధి గా జిలుకర శ్రీనివాస్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ పుస్తకాన్ని వీరన్న రచించిన ఇండియా లో ఏం చేయాలో పుస్తకాన్ని మరింత అభివృద్ధి చేస్తుందని, దాని కొన సాగింపులో భాగంగా ఆ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేస్తుందని అన్నారు. గౌరవ అతిధిగా ప్రొ. కాశీం హాజరైన మాట్లాడుతూ పుస్తకం కులం సమస్యను ఉత్పత్తి సంబంధాల కోణంలో విశ్లేశించి కుల ఉత్పత్తి సంబంధాలు గా ఈ దేశ ఉత్పత్తి సంబదాలను కుల ఉత్పత్తి సంబంధాలు గా రచయిత ప్రకటించి కమ్యూనిస్టుల ముందు స్పష్టమైన ప్రతి పాధనలను వున్నదనీ, కులసంఘాలను నేరుగా కమ్యూనిస్టు పార్టీలే నిర్మిస్తే నిర్మాణాయుతంగా ఉంటాయాని ఆ పని చేసినప్పుడే కులాలు అగ్రకులాలతో పరస్పర సమానంగా ఎదగ గలుగుతాయాని ఆ వైపుగా కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులు ఆలోచించాలని ఈ పుస్తకంలో రచయిత సాదు మాల్యాద్రి వివరించాడన్నారు. ఈ సభలో సీనియర్ అంబేద్కరస్ట్ జే.బి రాజు, సిపి. ఐ(యం) సీనియర్ నాయకులు జి. రాములు, బి.యల్.యఫ్ చైర్మెన్ నల్లా సూర్యప్రకాష్,సి. పి.ఐ (యంయల్,న్యూ డెమోక్రసీ) రాష్ట్ర నాయకులు జే.వి చలపతిరావు, యం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి గాదాగోని రవి, బీసీపి రాష్టకార్యదర్శి కే. పర్వతాలు, బి.యల్. పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాస్ రాం నాయక్, పి. రాంబాబు, ఎస్.సిద్ధి రాములు తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## ఎల్ఆర్ఎస్ రాయితీ పట్ల తెలంగాణ రియల్టర్ అసోసియేషన్ హర్షం.

సికింద్రాబాద్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజులో 25% రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ స్వాగతిస్తుందని ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం నరసయ్య పేర్కొన్నారు. గురువారం విద్యానగర్ లోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ లేఔట్లలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం, చేసుకోవడానికి ఇది ఒక సదా అవకాశమని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయంతో చిన్న మధ్య తరగతి రియల్టర్లు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఆర్థిక భారాల నుంచి రియల్టర్లు బయటపడటానికి అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామపంచాయతీ లేఔట్ యాజమాన్లతో పాటు సేల్ డీడ్ ఉండి దరఖాస్తు చేసుకున్న ఫ్లాట్ యజమానులు కూడా ఎల్ఆర్ఎస్ చేసుకోవాలని ఆయన కోరారు.

**తుది గడువును పొడిగించాలి..**

ఎల్ఆర్ఎస్ చెల్లించడానికి తుది గడువును మార్చి 31 గా కాకుండా మరొక నెలపాటు పొడిగించాలని నరసయ్య డిమాండ్ చేశారు. వ్యాపారాలు లేకుండా రియాల్టర్లు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని కొత్త సమయం ఇవ్వడం మూలంగా ఆర్థికంగా వెసులుబాటు చేసుకొని చెల్లించడానికి అవకాశం దొరుకుతుందన్నారు. ప్రభుత్వం ఆ వైపు ఆలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు కాకునూరు సుధాకర్ ,విక్రం, రాకేష్ ,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు




చంపాపేట ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు తన కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు చంపాపేట ప్రధాన రహదారిలోని తన కార్యాలయంలో సేవాదళ్ నాయకులు కార్యకర్తలు కేబుల్ టీవీ ఆపరేటర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కార్మిక సంఘాల నాయకులు గురువారం కార్యాలయానికి వచ్చి తమ అభిమాన నాయకుడు మిద్దెల జితేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు గత 43సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉండి సేవ చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు ఏనాడు వేరే పార్టీలోకి వెళ్లలేదని కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నానని ఆయన అన్నారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా రాబోయే కాలంలో పార్టీని రాష్ట్రస్థాయి నుండి బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు కేబుల్ ఆపరేటర్ల విషయానికొస్తే ఈరోజు డిజిటల్ యుగంలో దాదాపుగా పరోక్షంగా ప్రత్యక్షంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కేబుల్ ఆపరేటర్ల వద రెండు లక్షల కార్మికులు పనిచేస్తున్నారు ప్రభుత్వంతో మాట్లాడి కేబుల్ ఆపరేటర్ల విషయం ముఖ్యమంత్రితో మాట్లాడి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్లతో కేబుల్ ఆపరేటర్లు ఆదుకునే విషయంలో అదేవిధంగా జీఎస్టీ తగ్గించే విషయంలో పోల్ టాక్స్ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కేబుల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు కేబుల్ ఆపరేటర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్లు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు తెలిపారు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడుస్తున్నదని అప్పటినుండి అనేక సమస్యలు పరిష్కారంతోపాటు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ క్యాంపెనింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి మహారాష్ట్ర స్కోప్ పర్సన్ రాకేశ్ శెట్టి లింగోజిగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్,జక్కిడి ప్రభాకర్ రెడ్డి, రెడ్డి కేబుల్ ఆపరేటర్లు కార్మికులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవల జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# పల్లె బాటలో అధికారులు స్వయంగా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– పల్లె బాట కార్యక్రమం లో భాగంగా స్వయంగా ప్రజల ఇంటి వద్దకే వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం బొమ్మలరామారం మండలం లోని యావాపూర్ తండ గ్రామం లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్( స్థానికసంస్థలు ) ,జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో ఉదయం 6.30 గంటలకు గ్రామాన్ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామ ప్రజలతో మాట్లాడుతున్నపుడు గ్రామంలో ఉన్న ప్రజలు మా గ్రామం లో ఎక్కువగా కూరగాయలు, ఆకు కూరలు పండించడం జరుగుచున్నదని గ్రామ ప్రజలు కలెక్టర్ కు తెలియజేసారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రైతులు ఆర్గానిక్ పంటలు వేయాలన్నారు. ఆర్గానిక్ శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి తో మాట్లాడి రైతులకు సూచనలు , సలహాలు ఇవ్వాలని కోరారు . స్థానిక ప్రజలు గ్రామములో కరెంట్ సింగిల్ ఫేస్ వస్తున్నది ఎండాకాలం చాలా ఇబ్బంది పాడాలిసి వస్తుందని చెప్పగానే విద్యుత్ శాఖ ఎస్.ఇ తో ఫోన్ మాట్లాడి సత్వరమే 25 కెవి ట్రాన్స్ఫార్మ్ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టర్ ట్రాన్సఫార్మర్ గద్దె ఈ రోజు సాయంత్రం వరకు కట్టే విధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలు గ్రామములో లారీల నుండి వీపరీతమైన దుమ్ము వస్తున్నది రోడ్డు మంజూరీ అయ్యిందని, కాని ఇంకా పనులు మాత్రం జరగడం లేదని కలెక్టర్ దృష్టి కి తీసుకొని రాగా వెంటనే కాజీపేట నుండి తుముకుంట రోడ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈఈ ని ఆదేశించారు.

గ్రామములో నివసిస్తున్న పానుగంటి రాజు నాయక్ భూ సమస్య గురించి గత 2 సంవత్సరాల నుండి కార్యాల యాల చుట్టూ తిరుగుతున్నని చెప్పగానే సంబంధిత తహసిల్దార్ తో మాట్లాడి గురువారంరోజు సాయంత్రం వరకు రైతు భూ సమస్య పూర్తి చేసి రైతుకు సమాచారం ఇవ్వవలసిందిగా ఆదేశించారు. గ్రామంలో విద్యార్థుల కోసం పాఠశాల ఉంటే దానిని మూసివేయడం జరిగిందని తెలుపగా ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్ లో చేర్పించండి అని చెప్పి , వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాల కు టీచర్స్ అలాట్ చేస్తామని గ్రామ ప్రజలకు కలెక్టర్ తెలిపారు. అలాగే గ్రామములో అందరు కలిసి తీర్మానం చేసి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధముగా చూడాలని కోరారు.తదుపరి వీధులలో హైమాస్ట్ లైట్స్ రావడం లేదని గ్రామ ప్రజలు కలెక్టర్ కి తెలుపగా వెంటనే డి. పి. ఓ మరియు పంచాయతి సెక్రటరీ లతో మాట్లాడి సత్వరమే పరిష్కారం చేసి గ్రామములో లైట్లు వచ్చేలా చూడాలన్నారు.గ్రామములో నల్ల కనెక్షన్ లేని ఇండ్లకు వెంటనే నల్ల కనెక్షన్ లు ఇవ్వాలని ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ కి చెప్పి సాయంత్రం వరకు నల్లా కనెక్షన్ ఇవ్వవలసిందిగా ఆదేశించడమైనది. గ్రామములో ఏ రోజుకి ఆ రోజు శానిటేషన్ తప్ప కుండా చేయాలనీ ఎం పి ఓ లకు ఆదేశించారు. గ్రామములో సీనియర్ సిటిజన్ సాలమ్మా కోడలుతో కలెక్టర్ మాట్లాడుతూ తన అత్త సమస్య పరిష్కారం చేసి అన్ని వసతులు చూసుకోమని ఒక బెడ్ ఏర్పాటు చేయాలని, సక్రమంగా చూసుకోకపోతే మీ భూమి రద్దు చేయడం జరుగుతుందని ఆమె కు తెలిపారు. అనంతరం తుర్కపల్లి మండలము లోని మాదాపూర్ పాఠశాలను తనిఖీ చేయగా కొంత మంది విద్యార్థులు రాగా ఇద్దరు టీచర్స్ ఉన్నారని , వచ్చే సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చూడాలని హెడ్ మాస్టర్ కు సూచించారు. అంగన్వాడీ సెంటర్ ను విజిట్ చేసి పిల్లలకు , గర్భిణిలకు పౌష్టిక ఆహారం మంచిగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని సునంద,అసిస్టెంట్ సివిల్ సప్లై రోజా,ఎమ్మార్వో,ఎం.పి.డి. ఓ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు,రైతు రుణాలు కేంద్ర రాష్ట్ర పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– మహిళలు,రైతు రుణాలు,రాష్ట్ర కేంద్ర పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో బ్యాంకర్ల తో 2024-25 డిసెంబర్ త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. యువత మరియు స్త్రీలకు ఉన్న ఉపాధి అవకాశాల పై వారికి అవగాహన కల్పించి అట్టి రంగాలలో వారి అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు బ్యాంక్ ప్రతినిధులకు సూచించారు. అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు బ్యాంకులకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు . సామాజిక , ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత , వేగం అవసరమని స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని అన్నారు . జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాదిలో 614 .31 కోట్ల రుణ లక్ష్యానికి 523 .15 కోట్లు మంజూరు చేయడం జరిగింది మరియు మెప్మా ఆధ్వర్యంలో 88 .14 కోట్ల రుణాలను మహిళకు అందచేయడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందించి ఆదుకోవాలని, పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని మరియు ఇంకా వారి అభివృద్ధికి ఎటువంటి ప్రణాళికలు అమలు చేస్తే బాగుంటుందో చెప్పాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24 నుండి 28 వరకు జరిగే ఆర్థిక వారోత్సవాలు జరపవలసిందిగా ఆయన కోరారు .దీని ముఖ్య ఉద్దేశ్యం స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు మరియు వారి శ్రేయస్సు కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ నాబార్డ్ పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ (పి ఎల్ పి) 2025-26 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణధికారి శోభా రాణి,లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ,ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి శ్రావ్య,నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్,ఈ డి ఎస్సీ కార్పొరేషన్ శ్యామ్ సుందర్,జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్,బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## మధుబని రైల్వే ఆస్తిని ధ్వంసం చేసిన అల్లరి మూకలపై కఠిన చర్యలు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): మధు బని రైల్వే స్టేషన్ ఘటనలో ప్రత్యేక బృందం ఏర్పాటు. దోషులను గుర్తించే చర్యలను చెప్పటింది రైల్వే రక్షణ దళం, ఫిబ్రవరి 10న మధుబని రైల్వే స్టేషన్లో రైలు ప్రయాణికుల ఒక వర్గం అల్లర్లు సృష్టించి, జయనగర్ - న్యూఢిల్లీ మార్గంలో నడిచే స్వాతంత్ర్య సైనాని ఎక్స్ప్రెస్ (ట్రైన్ నెం. 12561) ఏసీ కోచ్లకు సంబంధించిన 73 కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘటన రైలు ప్రయాణికుల్లో భయాందోళనలు కలిగించింది. ఈ విధ్వంస ఘటనకు సంబంధించి విచారణ చేపట్టిన తూర్పు మధ్య రైల్వే రైల్వే రక్షణ దళం (ఆర్ పి ఎఫ్) తక్షణమే స్పందించి, రైల్వే చట్టంలోని సెక్షన్లు 145(ఎ), 146, 153 ఒ 174(ఛ%) పలు సెక్షన్ ల కింద 168/2025 ద్వారా కేసు నమోదు చేసింది. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. విచారణలో భాగంగా నిందితులను గుర్తించేందుకు పలు వర్గాల నుండి సమాచారాన్ని సేకరించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. దర్యాప్తులో ఒక మైనర్ నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అతను తన నేరాన్ని అంగీకరించి, పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. ఇప్పటికీ విచారణ కొనసాగుతుండగా, ఇలాంటి మరిన్ని విధ్వంస ఘటనలకు పాల్పడిన ఇతర వ్యక్తులను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు రైల్వే రక్షణ దళం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. రైల్వే ఆస్తి ఒక జాతీయ సంపద. దీన్ని ధ్వంసం చేయడం నేరం. ప్రయాణికుల భద్రతను పకడ్బందీగా అమలుచేసేందుకు, రైల్వే రక్షణ దళం రాష్ట్ర ప్రభుత్వం మరియు జీ ఆర్ పి అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలు ముమ్మరం చేసింది. ప్రయాణికుల భద్రతను సమర్థవంతంగా పరిరక్షించడానికి అంకితభావంతో పని చేస్తున్న రైల్వే రక్షణ దళం (ఆర్ పి ఎఫ్ ), రైల్వే ఆస్తిని ధ్వంసం చేసే దుండగులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించదు. రైలు ప్రయాణ భద్రతను భంగం కలిగించే విధ్వంసకార్యాలకు పాల్పడొద్దని చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మహా కుంభమేళాలో పుణ్య స్థానం ఆచరించిన జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్పల్లి, ఫిబ్రవరి 20(వాయిస్ టుడే): ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గురువారం సతీసమేతంగా మహా కుంభమేళలో గంగా, యమున, సరస్వతి సంగమంలో కుటుంబ సమేతంగా పుణ్య స్థానం ఆచరించారు. ప్రయాగ్రాజ్లో పూర్ణ మహా కుంభమేళాలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని, ఈ మహా కుంభమేళా జనవరి 13, 2025న పౌష్ పూర్ణిమ స్నానంతో ప్రారంభమై ఫిబ్రవరి 26, 2025న మహా శివరాత్రితో ముగుస్తుంది. ఇది కేవలం రెండు శతాబ్దాల క్రితం ప్రారంభమైందని నమ్ముతారు. అయితే, ఇది ప్రపంచంలోని అతిపెద్ద యాత్రికుల సమావేశాలలో ఒకటిగా నిలుస్తుందని గమనార్హం.

## తొర్రూరు సమస్యలపై నిర్లక్ష్యం విడనాడాలి

### సమస్యలపై కరపత్రాన్ని విడుదల చేసిన వామపక్ష పార్టీల నాయకులు



తొర్రూరు, ఫిబ్రవరి 20 వాయిస్ టుడే : తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని దశల వారి ఆందోళనలో భాగంగా గురువారం తొర్రూర్ లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తొర్రూరు ప్రాంత సమస్యల పై కరపత్రాన్ని వామపక్ష పార్టీల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన వద్ద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని అన్నారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. పై డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 22న తొర్రూర్ ఆర్డీవో ఆఫీస్ ముందు తొర్రూర్ ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల నాయకులు గణపురం లక్ష్మణ్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, వెంకన్న, మహేందర్ ,మురళి , బాలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై హత్యాయత్నం



కాజీపేట, వాయిస్ టుడే: ఉర్సు గుట్ట నుండి భట్టుపల్లి మెయిన్ రోడ్డుపై గురువారం వ్యక్తిపై తీవ్రంగా దాడిచేసిన ఘటన జరిగింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం కాజీపేట మండలం భట్టుపల్లి శివారులో రాత్రి 9గంటల సమయంలో ఒకవ్యక్తి కారులో వస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కొందరు ఆటోలో వచ్చి కారును అడ్డగించి అందులో ఉన్న వ్యక్తిని కారులో నుంచి బయటకు దింపి మారణాయుధాలు ఒక్కసారిగా దాడిచేశారని సమాచారం. దాడిచేసిన అనంతరం దుండగులు పరారయ్యారు. దుండగుల చేతిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు నిందితులకోసం గాలిస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికులను దగా చేసింది

### దగాపడ్డ ఆటో కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ అండ

### దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, వాయిస్ టుడే: అమలు కానీ హామీలు మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికులను దగా చేసిందని.. దగా పడ్డ ఆటో కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఛీఫ్ విప్, బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం శ్రీ చైతన్య పొదుపు పరపతి పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆటో కార్మికుల పక్షాన ఆటోడ్రైవర్ సోదరుల సమస్యలపై వారికి అండగా ఉంటున్నామన్నారు. త్రిచక్ర పొదుపు మరియు పరపతి సహాయ సహకార సంఘం ఏర్పాటుతో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల నుండి ఆటో డ్రైవర్ సోదరులకు విముక్తి లభించిందని.. శ్రీ చైతన్య పొదుపు మరియు పరపతి పరస్పర సహాయక సహకార సంఘం ఏర్పాటు సంతోషకరం అన్నారు. ఒకరి కోసం అందరం అందరికోసం ఒక్కరు అనే స్ఫూర్తితో ఐకమత్యంగా ఉండాలని సూచించారు. ఆటో డ్రైవర్ల ఐక్యమత్యమే సంఘం అభివృద్ధి కి తొలి అడుగు అని, అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల సంఘటిత శక్తిగా ఎదుగుతున్నారు. సంఘాలు సంఘటితంగా ఉంటేనే సమస్యలు ఎదుర్కొగలం అని వినయ్ భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నిర్వాహకులు రవీందర్ రెడ్డి, శ్రీ చైతన్య పొదుపు సంఘం అధ్యక్షుడు ఉప్పుల రాజేందర్, ఉపాధ్యక్షులు బల్సుకూరి రవి, ప్రధాన కార్యదర్శి రామచందర్, కోశాధికారి సురేష్, బచ్చు రవీందర్, గన్నబోయిన గణేష్, సూర రవి , సుదర్శన్ , రోకుల రవి, బచ్చు అనిల్, సంతోష్ ,శరత్, నాగరాజు పాల్గొన్నారు.



## మహిళల ఆర్థిక అభివృద్ధికి నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం ల్యాదెల్ల గ్రామంలోని సాగునీటి పారుదల శాఖ సంబంధించిన భవనాలను వివిధ శాఖల అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్, అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఆసక్తి ఉన్న రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు వారికి నైపుణ్యాభివృద్ధిని సాధించే విధంగా నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ఇరిగేషన్ కు చెందిన పాత భవనాలకు మరమ్మతు పనులతో పాటు తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్స్, విద్యుత్తు, లైటింగ్, పెయింటింగ్, తదితర పనులు పూర్తి చేసినట్లయితే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంతో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చునని పేర్కొన్నారు. మండలంలోని స్వయం సహాయక సంఘాలకు కావాల్సిన శిక్షణ, వనరులను సమకూర్చేందుకు పరిశీలించినట్లు తెలిపారు. వి- హబ్, పరిశ్రమలు, ఐటి శాఖలతో ఒప్పందం చేసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంతో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను తయారు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జనపనార ( జ్యూట్) సంచుల తయారీ, ఇతర జ్యూట్ ఉత్పత్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టేందుకు, మహిళలకు మిషన్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, బ్రాండింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కుట్లు అల్లికలు, మగ్గం, రెడీమేడ్ దుస్తుల తయారీ, కంప్యూటర్, తదితర అంశాలలో శిక్షణను ఇచ్చేందుకు ఈ శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్నేహ హస్తం అందించిన తోటి ఆటో కార్మిక సోదరులు

వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21: మంగపేట మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు కొడారి రాంబాబు భార్య వరలక్ష్మి ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో మరణించగా మల్లూరు కు చెందిన హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆటో యూనియన్ సభ్యులందరూ కలిసి తోటి మిత్రుడు రాంబాబు భార్యను కోల్పోయి శోకసంద్రం లో ఉండగా మేమున్నామంటూ తనకు అండగా నిలుస్తూ ఆత్మస్థైర్యాన్ని మేలుకొలుపుతూ తనకు అండగా నిలిచారు. ఆటో కార్మిక కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు ఆధ్వర్యంలో తమ వంతుగా 7000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటామంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆటో యూనియన్ అధ్యక్షులు ఏంపెల్లి శ్రీను ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు మరియు సభ్యులు గడ్డం సతీష్ గడ్డం నగేష్ గడ్డం చిరంజీవి గడ్డం శోభన్ గడ్డం నాగరాజు తక్కల్లపల్లి సతీష్ గడ్డం కోటి ఆళ్లకుంట సతీష్ రావుల రఘు మాచర్ల మనీష్ వల్ల పోగు రాము పూణేం శ్రావణ్ కుమార్ జెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జాతీయ ఎన్నికల కమిషన్ నియమించడం బిజెపి ప్రభుత్వానికి తగదు

### కోర్టు జడ్జిమెంట్ ఇవ్వకముందే ఎన్నికల కమిషన్ ను ఎలా నియమిస్తారు

### మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి




కరీంనగర్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే): ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకమైందని అలాంటి ఎన్నికలు నిర్వహించడానికి ఏ ఒక్క పార్టీకో కొమ్ముకాయకుండా సమర్థవంతంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాల్సిన జాతీయ ఎన్నికల కమిషన్ నియామకంపై బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా ఎన్నికల కమిషన్ నియామకం చేయడం అందుకు సంబంధించిన కేసు కోర్టులో ఉండగా ఎలాంటి జడ్జిమెంట్ రాకముందే ఎన్నికల కమిషన్ ను ఏ విధంగా నియమిస్తారని బిజెపి ప్రభుత్వాన్నీ ,ప్రధాని నరేంద్ర మోడీనీ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రశ్నించారు.జిల్లా సిపిఐ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం దీనిపై చర్చించి నిర్ణయించాల్సిన అవసరం ఉందని గతంలో ప్రధాన న్యాయమూర్తి నే సెలక్షన్ కమిటీ నుండి తీసివేసిన మోడీ ప్రభుత్వం నియామకానికి సంబంధించిన నియమ నిబంధనలను తుంగలో తొక్కుతుందని,కమిషన్ ఏర్పాటులో ప్రధాని,ప్రధాన ప్రతిపక్ష నాయకుడు,ప్రధాన న్యాయమూర్తి ఉండే కమిటీలో చర్చించకుండా ఏకపక్షంగా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసి జ్ఞానేశ్వర్ ను నియమించడం బిజెపికి తగదని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కోర్టులో కేసు విచారణ జరుగుతూ జడ్జిమెంట్ రాకుండానే కమిషన్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం కాదని చాడ వెంకట్ రెడ్డి అన్నారు. మోడీ 11సంవత్సరాల పరిపాలన చూస్తుంటే ప్రజాస్వామ్య విలువలను మంట కలుపుతూ, నియంతృత్వ వ్యవస్థకు కుట్రలు పన్నుతున్నాడని, పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు,కాంట్రాక్టర్లు దేశ రాజకీయాల్లోకి రావడం మూలంగా రాజకీయ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోతుందనీ,దేశంలో అనేకమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు నేరారోపణలు ఎదుర్కొంటున్నారని, వారిపై విచారణ జరుగుతుందని, ఏళ్ల తరబడి విచారణ జరగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సుప్రీంకోర్టు చెప్పిందని, నేరారోపణలు ఎదుర్కొంటున్న వారే మంత్రులుగా ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు.70 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ కూడు గుడ్డ నీడ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు విఫలం చెందారని, రాజ్యాంగానికి భిన్నంగా ప్రజల హక్కులు హరించబడడం దారుణమన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణనను స్వాగతిస్తున్నామని ఇదే తరహాలో దేశవ్యాప్తంగా కులగనన జరగాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని కుల గణన దేశవ్యాప్తంగా జరిగితే వెనుకబడిన వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపుల పై బిఆర్ఎస్ పార్టీ మాట్లాడడం విడ్డూరంగా ఉందని, గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీ లేకుండా చేయాలనే కుట్రతో ఆనాడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకొని తప్పు చేశారని నేడు అదే అంశంపై బీఆర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు లేదని, పార్టీలు మారిన వారిపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. కమ్యూనిస్టులపై కేసీఆర్ మాట్లాడడం అంటే సూర్యునిపై ఉమ్మినట్టేనని అది తిరిగి మీ మీదకే వస్తుందని ఇది గుర్తుపెట్టుకొని కెసిఆర్ వ్యవహరించాలని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిందని ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన సిపిఐ తో పాటు అనేక వామపక్షాలతో కెసిఆర్ కలిసి పనిచేసిన విషయం మరిచిపోయారా అని చాడ ప్రశ్నించారు. మునుగోడు ఎన్నికల్లో కమ్యూనిస్టులు లేకుంటే బిఆర్ఎస్ అభ్యర్థి గెలిచేవాడా అని ఆత్మ విమర్శ చేసుకోవాలని, కమ్యూనిస్టులు నిరంతరం ప్రజల పక్షంగా నిలిచి పని చేస్తారని అన్నారు. మేడిగడ్డపై జ్యుడీషియల్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో రాజలింగు హత్యపై అనేక అనుమానాలు కలుగుతున్నాయని,ఆ హత్య వెనుక ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా విడిచిపెట్టకుండా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.గత శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సిపిఐ ఎన్నికల అవగాహన చేసుకుని నేటికీ అది కొనసాగిస్తున్న క్రమంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ సిపిఐ నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి,ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,బామండ్ల పెల్లి యుగేందర్,న్యాలపట్ల రాజు,బోనగిరి మహేందర్, నాయకులు మామిడిపెల్లి హేమంత్ కుమార్,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు



## శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం

### అంతరాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుబలప్రదర్శన... బండలాగుడు పోటీలు

### ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్, ఫిబ్రవరి 20, (వాయిస్ టుడే): కేశంపేట మండల పరిధిలోగల శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో కొలువైయున్న శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కేశంపేట లో అంతరాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుబలప్రదర్శన మరియు బండలాగుడు పోటీలు ఏర్పాటు చేశారు. ఒంగోలు జాతి ఎద్దు బల ప్రదర్శన బండలాగుడు పోటీలకు ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరై పూజలు చేసి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన బండలాగుడు పోటీలను ప్రారంభించారూ. ఈ ఎద్దుల బండలాగుడు పోటీల కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జగదీశ్ గౌడ్, మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, యూత్ ప్రెసిడెంట్ మురళి, నక్క రాఘవేందర్, అనిమోని శ్రీశైలం, పోషమోని గణేష్, బైకని శేఖర్, మూడవత్ శంకర్ తలసాని ప్రవీణ్ రెడ్డి నక్క చింటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కారు బీభత్సం.. వృద్ధురాలి మృతి

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 20: మద్యం మత్తులో ఓ వ్యక్తి కారును ఇష్టారాజ్యంగా నడిపి వృద్ధురాలి మృతికి కారణమైన ఘటన కామారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సుభాష్ టాకీస్ సమీపంలో గురువారం ఓ కారు డ్రైవర్ మద్యం మత్తులో వేగంగా వెళ్తూ.. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వృద్ధురాలిని ఢీకొన్నాడు. దీంతో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం కారు ఓ విద్యుత్ స్థంభాన్ని ఢీకొనగా అది విరిగి కారుపై పడడంతో కారు ధ్వంసమైంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వృద్ధురాలి మృతదేహాన్ని జీజీహెచ్కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# సుందర్ రాజ్ యాదవ్‌కు పెరుగుతున్న మద్దతు

### సంపూర్ణ మద్దతు తెలిపిన టీజీఏఆర్ఐఈఏ

### మద్దత్తు ప్రకటించిన ఆల్ రెసిడెన్షియల్ ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు

### వందశాతం గెలుస్తా.. ఉపాధ్యాయులు, అధ్యాపకులే భరోసా ఇస్తున్నారు

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో ఎక్కడికి వెళ్లిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. వారి అభిమానం, మాటలు వింటుంటే గెలుపుపై వంద శాతం ధీమా వచ్చింది.. దమ్మున్న లీడర్ వచ్చిండని, ఇన్నాళ్లు ఎవరెవరి కోసమో పని చేశామని, ఇప్పుడు మా కోసం కొట్లాడే మీ కోసం తప్పకుండా పని చేస్తామని , కడుపులో పెట్టుకొని గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ చెప్పారు. తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) గురువారం సుందర్ రాజ్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు తెలుపారు. ఈ మేరకు హనుమకొండ %వాదీ౦% కాలనీలోని సుందర్ రాజ్ యాదవ్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి మూడు జిల్లాల్లో చేస్తున్న తన ప్రచారానికి ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. మా సమస్యలపై కొట్లాడేందుకు అడుగు వేసిన మీరు మండలికి వెళ్లాల్సిందేనని చెబుతున్నారన్నారు. విద్యావ్యవస్థ ఇబ్బందుల్లో ఉందని, వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ హామీనిచ్చారు. గురుకులాల్లో పని చేసే అధ్యాపకులకు 010 అకౌంట్ ద్వారా వేతనాలు వచ్చేలా చూస్తానని తెలిపారు. టీచర్ల ఇతర పనులతో సతమతమవుతున్నారని, వారు ప్రశాంతంగా విద్య చెప్పేలా వారి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. గురుకులాల్లో నెలకొన్న అన్ని సమస్యలు నెరవేరుస్తానని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు కోసం పోరాడుతానని, మెరుగైన పెన్షన్ స్కీం వచ్చేలా పోరాడుతానని చెప్పారు.

### భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం..

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) అధ్యక్షుడు నర్సింహులు గౌడ్ తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు తమ టీజీఏఆర్ఐఈఏ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సుందర్ రాజ్ యాదవ్ మండలిలో ఉండే తామే ఉన్నట్లుగా భావిస్తామని, ఆయన పని తీరుపై మాకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. గతంలో తాము ఉపాధ్యాయ సంఘాల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిచిన వారికి మద్దతు ఇచ్చామని, వారు గెలిచిన అనంతరం తమ సమస్యలపై ఏన్నాడూ నోరు మెదపలేదన్నారు. విద్యావేత్త, స్కూళ్ల అధినేత అయినటువంటి సుందర్ రాజ్ యాదవ్ తమ సమస్యలపై నిక్కచ్చిగా కొట్లాడుతారనే నమ్మకంతో ఆయనకు రానున్న ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నామని, ఇది రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అందరి మాట అని చెప్పారు. గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, గురుకులాల టీచర్లు పని ఒత్తిడి, వేతనాలు సరిగాలేక సతమతమవుతున్నారని, వీటి పరిష్కారానికి మండలిలో కొట్లాడే నాయకుడిగా సుందర్ రాజ్ యాదవ్ ను పంపిస్తామన్నారు. ఈ సమావేశంలో (టీజీఏఆర్ఐఈఏ) ప్రధాన కార్యదర్శి గణేష్, ఆనంద్, షైన్ విద్యాసంస్థల చైర్మన్ కుమార్ యాదవ్, పలు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని మన యొక్క సామర్థ్యం నిరూపించుకోవాలి**

**విద్య ఆడపిల్లలకు అస్తిత్వం అందిస్తుంది**




ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి-20 ( వాయిస్ టుడే): బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ స్థానిక శాంతినగర్ ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 47 మంది ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు కోసం అవసరమైన శిక్షణ, పుస్తకాలు అందించేందుకు మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థ వారు నగదు ప్రోత్సాహంగా 3 లక్షల 80 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు చాలా కష్టపడి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, ఇందులో కొందరు ఆర్థికంగా స్థిరంగా ఉంటారని, కొందరు పేదరికం లో ఉంటారని, వారిని చూసి స్ఫూర్తి పొంది సమాజంలో అగ్రస్థాయికి చేరుకునేందుకు బాగా చదువుకోవాలని అన్నారు. మన పుట్టుక, కులం, మతం, ప్రాంతం, చుట్టూ పరిస్థితులు మన చేతిలో ఉండవని, అందుబాటులో ఉన్న విద్యను మనం వినియోగించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చదువు వల్ల సమాజంలో మనకు గౌరవం లభిస్తుందని, ముఖ్యంగా ఆడపిల్లలకు విద్య అస్తిత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పూర్వికులకు దొరకని అవకాశం మనకు లభించిందని, మనకు అందిన ఈ అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ చేజార్చుకోవద్దని అన్నారు. మనం ఇతరుల కంటే ఎప్పుడు ఒక అడుగు ముందు ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మరో నలుగురికి సహాయం చేసి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల విద్యకు ఇబ్బందులు కలగకుండా, సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలనే మంచి సంకల్పంతో మలబార్ గోల్డ్ సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే 47 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన 3 లక్షల 80 వేల రూపాయలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.

మలబార్ సంస్థ సొంత ప్రాంతమైన కాలికట్ నుంచే తన భార్య కూడా వచ్చిందని , ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో అదే విధంగా మనమంతా ఇతరులతో కలిసి ఎదగాలని, ఎవరిని చిన్న చూపు చూడవద్దని కలెక్టర్ పిల్లలకు సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు పవన్, భరత్ కుమార్, రాణి, శ్రీనివాస్, కిరణ్, మలబార్ సంస్థ జిల్లా హెడ్ విష్ణు, మేనేజర్ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెప్పుడు మాటలు వినకుండా, వాస్తవాలు తెలుసుకొని వార్తలు ప్రచురించాలి: సూరంశెట్టి కిషోర్

మధిర ఆర్ సి, ఫిబ్రవరి 20 ( వాయిస్ టుడే) ఈరోజు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ దెందుకూరు గ్రామానికి చెందిన కనకపుడి కరుణమ్మ స్థల వివాదాన్ని సిపిఎం పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేసి సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. సిపిఎం నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరో చెప్పింది విని మల్లు నందిని విక్రమార్క పై అసత్య ప్రచారాన్ని చేయటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఆ స్థల వివాదం గురించి కాంగ్రెస్ పార్టీకి కానీ, మల్లు నందిని విక్రమార్క కి గాని తెలియదు. ఈ మధ్యకాలంలో కొంతమంది సోషల్ మీడియా విలేకరులు, ఇతర పార్టీ నాయకులు నందిని విక్రమార్క పేరు చెప్పి పబ్బం గడుపుతున్నారు. దీనిని కొంతమంది సోషల్ మీడియా మిత్రులు కూడా అత్యుత్సాహంతో వాస్తవాలు తెలుసుకోకుండా ప్రచురిస్తున్నారు. మీడియా మిత్రులు సమస్యని అర్థం చేసుకొని వాస్తవాలు తెలుసుకొని రాసి మీడియా విలువలు కాపాడండి. ఎవరో చెప్పారని అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించవలసి ఉంటుంది. ప్రజా ప్రతినిధులపై పార్టీ నాయకులపై వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి అంతేకానీ వారిని, వారి కుటుంబ సభ్యులను విమర్శిస్తూ వాస్తవాలు రాస్తే చూస్తూ ఊరుకోవటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదు అని అన్నారు. ఈ సమావేశంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పత్తెపరపు సంగయ్య, బొమ్మకంటి హరిబాబు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆదిమూలం శ్రీనివాసరావు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, మోదుగు బాబు మొదలగు వారు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పై మేధావుల సమావేశం నేడు

**సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి**



కరీంనగర్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే): 2025 కేంద్ర బడ్జెట్ పై 21తేదిన కరీంనగర్ లోని వైశ్య భవన్లో ఉదయం 10 గంటలకు మేధావులతో సమావేశం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మేధావులు, అడ్వకేట్లు,డాక్టర్లు,వ్యాపార వాణిజ్య వర్గాలు, పారిశ్రామికులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, సమాజ సేవకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

**డ్రగ్స్ రహిత సమాజం విద్యార్థుల చేతిలోనే ఉంది**

**- పట్టణ సి ఐ వరగంటి రవి**





జమ్మికుంట ఫిబ్రవరి 20 (వాయుస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించిన జమ్మికుంట బాలికల మరియు కోరపల్లి ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల బృందం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మండల విద్యాధికారి ఎం. హేమలత ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్న కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు మంచి అవగాహన కల్పించి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అలాంటి కార్యక్రమాలపై యువత ఎల్లప్పుడూ ముందుండి మంచి మార్గంలో నడవాలని సూచించారు. పట్టణ సీఐ వరగంటి రవి మాట్లాడుతూ ఒకప్పుడు పట్టణంలోనూ నగరంలోనూ వినిపించే మాదకద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటివి నేడు చాప కింద నీరు లాగా పల్లెల్లోకి చేరుకున్నాయని ముఖ్యంగా జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం వలన మహారాష్ట్ర లాంటి ప్రదేశాల నుండి జమ్మికుంటకు గంజాయి మాదకద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని విద్యార్థులు, యువతను వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని ముఖ్యంగా ఇలాంటి కేసులు ఎన్నో మా దృష్టికి వచ్చాయని గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడడని ఆ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు గురై మరణించడం జరుగుతుందని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని సూచించారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా నిర్వహించాలి

**జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ**



ఖమ్మం, ఫిబ్రవరి 20 ( వాయిస్ టుడే ): ఈ నెల 27న చేపట్టే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను నిబంధనలు పాటిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్లు, ఓపీఓ లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డి.ఆర్.ఓ. పద్మశ్రీ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఎన్నికలు నిర్వహించుటకు సమాయత్తం కావాలని, ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణ లో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని, మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. మాస్టర్ ట్రైనర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవిలు పోలింగ్ నిర్వహణపై, బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. పోలింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించి, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేసి, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు కనపడే విధంగా పేపర్ అతికించాలని సూచించారు. పోలింగ్ కు ఒక రోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తో పాటు సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి చెక్ లిస్ట్ ప్రకారం ఒకటికి రెండుసార్లు సరి చూసుకుని పోలింగ్ సామాగ్రి తీసుకొని వెళ్ళాలని సూచించారు.

ఓటర్ సీక్రెసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేయాలని, సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్ లో ఉన్న ఓటర్ లకు స్లిప్పులు ఇచ్చి ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, పోలింగ్ నాడు ప్రతి రెండు గంటల%ఽ%కు, పోలింగ్ ముగిసిన తరువాత పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ ల ప్రిపరేషన్, స్టాట్యూటరీ, అన్ స్టాట్యూటరీ సామాగ్రి, ఎన్నికల సంబంధ నివేదికల పూరింపు, డైరీల నమోదు లపై అధికారులకు అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్స్ సీలింగ్ పై హ్యాండ్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలోఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తాం

**జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్**

ఖమ్మం, ఫిబ్రవరి-20 ( వాయిస్ టుడే ): రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. గురువారం జిల్లా అటవీ అధికారి సింగరేణి మండలం తౌసీబుడు గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ సంబంధిత సమస్యలు, అటవీ హక్కుల గుర్తింపు, రహదారి కనెక్టివిటీపై నిర్వహించిన బహిరంగ గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు. అటవీ భూముల ఆక్రమణలకు సంబంధించి వివాదాలు, ఆందోళనలు, వ్యవసాయ క్షేత్రాలకు, మార్కెట్ కు మెరుగైన రోడ్డు కనెక్టివిటీ ఆవశ్యకత, ఆహారం, నీటి కోసం వ్యవసాయ భూముల వైపు వస్తున్న వన్య ప్రాణులకు సంబంధించిన సమస్యలు, కోతుల బెడదపై రైతులు సమస్యలను లేవనెత్తారు.

ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సిదార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, అడవుల్లో మంటలు చెలరేగడం, అటవీ ప్రాంతంలో పండ్ల చెట్లు తగ్గిపోవడంతో కోతులు వ్యవసాయ భూమి వైపు వస్తున్నాయని, రైతుల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సరిహద్దు వివాదాలను, రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు సంబంధిత శాఖల సమావేశంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కందకం తవ్వి అటవీ, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూములకు స్పష్టంగా సరిహద్దు ఏర్పాటు చేస్తామని, వన్య ప్రాణులను అడవికి పరిమితం చేసేందుకు పండ్ల చెట్లను, గచ్చకాయను నాటడం జరుగుతుందని, ట్రెంచ్ ఎస్ఎంసి కొలతగా కూడా పని చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ క్రింద పి.టి, ఫార్మ్ పౌండ్ నిర్మాణానికి ప్రతిపాదించాలని, అటవీ మంటలను ఆపడానికి సమాచార నెట్వర్క్ నిర్మిస్తున్నామని, దీనికి రైతులు సహకరించాలని జిల్లా అటవీ అధికారి కోరారు. టి.జి.ఎఫ్.డి.సి. నిధుల క్రింద మొబైల్ హాస్పిటల్ ప్రతిపాదిస్తున్నామని ఆయన తెలిపారు.అడవిలో మైదాన ప్రాంతంలో మంకీ కోర్ట్ ప్లాంటేషన్ చేస్తామని, రైతులకు సౌర శక్తితో నడిచే బోర్ వెల్ లను అందించడానికి ఐటిడిఏ మద్దతు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశం ద్వారా ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకోవడానికి, అటవీ అధికారులపై స్థానిక సమాజం నమ్మకం పెంచుకోవడానికి వీలు కల్పించిందని, రైతుల జీవనోపాధికి భరోసా నిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి రైతులు తమ సహకారం అందించాలని జిల్లా అటవీ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డివో మంజుల, అటవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యక్షులుగా బత్తుల వీరబాబు నియామకం



ఖమ్మం ఫిబ్రవరి 20 వాయిస్ టుడే ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వీరబాబు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షులుగా , వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గా కొనసాగుతూ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి సిటీ కాంగ్రెస్ ఓబీసీ నగర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు , విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళేందుకు , అలాగే బి.సి.ల సంక్షేమం అభివృద్ధికై అనునిత్యం పాటుపడతానని అన్నారు . ఎ.ఐ.సి.సి. అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గె , పి.సి.సి. అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ఓ.బి.సి. సెల్ అధ్యక్షులు శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు శ్రీ పుచ్చకాయల వీరభద్రం , సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ తదితర నాయకత్వాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లటానికి శక్తివంచన లేకుండా తమ వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు.




## మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు

ఖమ్మం, ఫిబ్రవరి 20 ( వాయిస్ టుడే ): భారతదేశ భవిష్యత్తు యువత పైన ఉందని యువత మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ విజయరాంకుమార్, రఘునాథపాలెం సి ఐ మహమ్మద్ ఉస్మాన్ షరీఫ్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులచే జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర జిల్లా ప్రోగ్రాం అధికారి కమరతపు భానుచందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ ఉస్మాన్ షరీఫ్ గారు మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్ దుర్వినియోగం ఒక పెరుగుతున్న సమస్యగా మారిందనీ, ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు మరియు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందనీ, యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ, మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా, నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతున్నారని చెప్పారు. వీటికి దూరంగా ఉన్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారని పిలుపునిచ్చారు. నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ విజయ రామ్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు మరియు పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఎలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1908 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు. గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కఠినంగా హెచ్చరించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేసి కార్యక్రమం లో పాల్గొన్న యువతతో అధికారులు మత్తు పదార్థాలు వాడమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వెంకటేశ్వర రావు గారికి మరియు కళాశాల యాజమాన్యానికి నెహ్రూ యువ కేంద్ర కృతజ్ఞతలు తెలిపింది.

# దేశ ఆర్థిక వ్యవస్థ వినియోగదారునిపై ఆధారపడి ఉంటుంది

### శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. జాస్తీ రవి కుమార్




తిమ్మాపూర్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే): అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ (ఎబిజిపి)స్వర్ణ(50 వసంతాలు) జయంతి ఉత్సవాల ముగింపులో భాగంగా తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ లో వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.జాస్తీ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వినియోగదారుడే అని, వస్తువుల కొనుగోలు విషయంలో తగిన అవగాహన కలిగి ఉండాలని,మార్కెట్లో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.ప్రతి వ్యక్తి కొనుగోలు సందర్భంగా క్యాష్ బిల్ తీసుకొని అవసరమైన టాక్స్ కట్టినట్లయితే మోసపోకుండా ఉండే అవకాశంతో పాటుగా మనం కట్టిన టాక్స్ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా, ప్రభుత్వం వెచ్చిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి లో ఉంటుందని తెలిపారు.విద్యార్థి దశనుండి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని తోటి వారికి సహకారం ఆదించాలని సూచించారు. రోడ్డు ప్రమాధాలు జరుగకుండా ఉండటానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వస్తువులు కోనేముందు నాణ్యత, వారంటీ, గ్యారంటీ,అన్ని తెలుసుకొని సరైన రసీదు పొందాలని తెలిపారు.కార్యక్రమ ముఖ్య వ్యక్త గా విచ్చేసిన ప్రజ్ఞాభారతి రాష్ట్ర సహాయ కార్యదర్శిడా. నిరంజనాచారీమాట్లాడుతూ వినియోగదారులు తప్పుడు ప్రకటనలతో తప్పు దారి పడుతూ,నాణ్యత ప్రమాణాలు లేని వస్తువులు అధిక ధరలకు పొంది మోసపోవడం జరుగుతుందనీ, అందుకోసం వినియోగదారు రక్షణ చట్టం ప్రతి ఒక్కరు తెలుసుకొని ఇతరులకు అవగాహనా కల్పించాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 లోని ఆరు (6) ప్రాథమిక హక్కులైన భద్రత హక్కు,సమాచారం పొందే హక్కు, ఎంచుకునే హక్కు, వినబడే హక్కు, పరిష్కారాన్ని కోరే హక్కు, వినియోగదారుల విద్యా హక్కులపైన విశ్లేషణ చేస్తూ జిల్లా,రాష్ట్ర, జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. వినియోగదారుల అవగాహన హక్కు కాదు – ఒక విధి అని జాగో గ్రాహక్ జాగో అంటూ దేశ ప్రజలను చైతన్య పరచడంలో ఏబిజిపి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆ దిశలో అనేక కార్యక్రమాలు ఏబిజీపీ అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.అనంతరం అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం మల్లయ్య గౌడ్ ప్రకటించారు. అధ్యక్షులుగా నలువాల రాజేందర్,ఉపాధ్యక్షులు హరి ప్రసాద్, భగవాన్ రెడ్డి,గంధ్ర సత్యనారాయణ రావు, కార్యదర్శి సురభి శ్రీధర్, సహాయ కార్యదర్శులు చిదురాల రామ్ మోహన్, రాపర్తి శ్రీనివాస్,కృష్ణమూర్తి, ప్రచార కార్యదర్శి కొత్తకొండ సాయికృష్ణ సభ్యులుగా దండే శ్రీనివాస్,అన్నాడి అశోక్ రెడ్డి,కంది శ్రీనివాస్, అంజిరెడ్డి,కుమారస్వామి లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ జాయింట్ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి, అఖిల భారతీయ గ్రహాక్ పంచాయత్ బాద్యులు నాగమల్ల సురేష్, నలువాల రాజేందర్, గంధ్ర సత్యనారాయణ రావు, సురభి శ్రీధర్,హరి ప్రసాద్, కొత్తకొండ సాయికృష్ణ, చిదురాల రామ్ మోహన్, అంజిరెడ్డి,కుమారస్వామి, కట్ట రమేష్ పాల్గొన్నారు.



## తొర్రూరు సమస్యలపై నిర్లక్ష్యం విడనాడాలి

### సమస్యలపై కరపత్రాన్ని విడుదల చేసిన వామపక్ష పార్టీల నాయకులు

తొర్రూరు, ఫిబ్రవరి 20 వాయిస్ టుడే: తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని దశల వారి ఆందోళనలో భాగంగా గురువారం తొర్రూర్ లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తొర్రూరు ప్రాంత సమస్యల పై కరపత్రాన్ని వామపక్ష పార్టీల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన వద్ద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని అన్నారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం



కరీంనగర్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే): కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పార్లమెంటు ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమార్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకో

**సునీల్ రావు వెంట ఒక్క నికార్సైన బిజేపీ నాయకుడైన ఉన్నాడా**

**పరిపక్వత, నీతిలేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావు**

**సునీల్ రావు తీరును చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది**

**మాజీ మేయర్ సునీల్ రావుపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజం**




కరీంనగర్ ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే): కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హితవు పలికారు. బిజేపీ అంతర్గత మిత్రుడు కేసిఆర్ నిర్వాకం వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలయ్యింది. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో అన్నివర్గాలను ఆదుకుంటూ ప్రజా పాలన అందిస్తే చూస్తూ ఓర్వలేక బండి సంజయ్ అవాకులు చెవాకులు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు మద్దతుగా సుడా చైర్మన్ ను విమర్శించిన మాజీ మేయర్ సునీల్ రావు వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ గుజరాత్ లోనాడు ఎమ్మెల్యే కాకముందే ముఖ్యమంత్రి అయ్యారని,నాలుగు సార్లు ఎమ్మెల్యేగా బండి సంజయ్ ఓడిపోలేదా అని, అంతమాత్రాన వీరిద్దరికీ కూడా రాజకీయ పరిపక్వత లేనట్టేనా మాజీ మేయర్ సునీల్ రావు అర్థం చేసుకున్నట్లు ఉందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి సునీల్ రావుపై ధ్వజమెత్తారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ పై బిజెపియేతర పక్షాలు విమర్శలు చేస్తే కౌంటర్ ఇచ్చేందుకు నిన్న గాక మొన్న వచ్చిన మాజీ మేయర్ సునీల్ రావే దిక్కవడం చూస్తుంటే, బిజెపి పార్టీలో గత కొన్నాళ్ల నుంచి నాయకులుగా కార్యకర్తలుగా కొనసాగుతున్న వాళ్లు నుంచి కనీస స్పందన లేకపోవడం, బండి సంజయ్ బిజెపిలో బలహీన పడ్డట్లు కనిపిస్తోందన్నారు. క్రమశిక్షణ,పరిపక్వత లేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మేయర్ పదవి ఇప్పించాలని వినోద్ కుమార్ ను కరీంనగర్ అభివృద్ధి ప్రదాత స్మార్ట్ సిటీ ప్రధాన సునీల్ రావు ఈరోజు బిజెపిలో చేరగానే బండి సంజయ్ ని అదే నోరుతో కరీంనగర్ అభివృద్ధి ప్రదాతగా పోల్చడం రాజకీయ వ్యభిచారానికి నిదర్శనం అని అభివర్ణించారు. ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చే సునీల్ రావు ను చూసి ఊసరవెల్లి సిగ్గు పడుతుందని నీ డోర్ల సంగతి అవినీతి బాగోతం బహిర్గతం చేస్తే నువ్వు తట్టుకోలేవని హెచ్చరించారు.బిజెపిలోకి గతంలో వెళ్లిన నాయకులు ఎక్కడున్నారో నీకు కూడా అదే గతి పడుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని చూసిన సునీల్ రావు ను కాంగ్రెస్ పార్టీ తిరస్కరిస్తేనే బిజేపీలో చేరాడని మురికి నీటిని కలుపుకోవడానికి పార్టీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. రాజకీయ స్వార్థం కోసం కండువాలు మార్చే సునీల్ రావు గత 35 సంవత్సరాల నా రాజకీయ జీవిత చరిత్ర తెరిచిన పుస్తకం అని కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల కండువా భుజాన వేసుకున్న నేను ఎన్ని ఒడుదొడుకులు ఎదుర్కొన్నా గానీ పార్టీని వీడకుండా నిబద్ధతతో పని చేశానని కన్నతల్లిలాంటి పార్టీని నమ్ముకున్నాను తప్ప నీలాగ పార్టీ అధికారం కోల్పోగానే ఎత్తేసి పోలేదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించిన నన్ను విమర్శిస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లేనని సునీల్ రావు గుర్తెరగాలని నికార్సైన కాంగ్రెస్ వాదిగా నిబద్ధత కలిగిన పార్టీ సైనికుడిగా నా రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్లోనే కొనసాగిందని కొనసాగుతుందని సునీల్ రావు మాదిరిగా ఏ ఎండకు ఆగొడుగు పట్టే నాయకుడిని కాదు కాబట్టే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు సుడా చైర్మన్ పదవిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఖబర్దార్ సునీల్ రావు ఇంకోసారి నిబద్ధత కలిగిన నాపై చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు కాంగ్రెస్ పార్టీ సైనికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎండీ తాజ్, శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, బొబ్బిలి విక్టర్,జీడీ రమేష్, అస్తపురం రమేష్, మ్యాకల నర్సయ్య, జూపాక సుదర్శన్,కాంపెల్లి కీర్తి కుమార్, సిరాజద్దీన్, ఖమ్రుద్దీన్,ఖలీల్,షైన్నా , భారీ,బషీర్,అమెర్, మాసూమ్ ఖాన్ పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**పట్టబద్రులు, ఉపాధ్యాయులను నేరుగా కలిసి నగర మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**అమూల్యమైన ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజి రెడ్డి, మల్క కొమురయ్యను గెలిపించాలని కోరిన సునీల్ రావు**

**బీజేపి పార్టీ ప్రభుత్వంలోనే భారత దేశం సుభిక్షంగా ఉంటుంది**

కరీంనగర్, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే): ఉపాధ్యాయుల, పట్టబద్రుల సమస్యలు పరిష్కారం కావాలంటే అది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని కరీంనగర్ నగర మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు.కరీంనగర్ నగరంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నేత మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ పార్టీ కార్యకర్తలతో కలిసి నగరంలోని కాశ్మీర్ గడ్డ ఉమెన్స్ డిగ్రీ కళాశాల,33 వ డివిజన్ భగత్ నగర్ భగవతి స్కూల్, నగరంలోని ట్రీనిటి కళాశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. నేరుగా పట్టబద్రులు, ఉపాధ్యాయులను కలిసి బీజేపీ పార్టీ చేపట్టిన దేశ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. భారతీయ జనతా పార్టీ కి ఎల్లప్పుడు మీ మద్దతు ఉండాలని కోరారు. పట్టబద్రుల నుండి బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయుల అభ్యర్థి మల్క కొమురయ్యలకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సంధర్బంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం లోనే పట్టబద్రుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే భారతీయ జనతా పార్టీకి మీ మద్దతు ప్రకటించి మీ ఓటుతో ఇద్దరు అభ్యర్థులను గెలిపించి చట్ట సభలకు పంపాలన్నారు. బీజేపీ పార్టీ ప్రభుత్వం లోనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం భారతీయ జనతా పార్టీ ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే భారత దేశం నరేంద్ర మోడీ నాయకత్వంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడ భారతీయ జనతా పార్టీ కి చాలా ఆదరణ ఉందని,రోబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే రానుందని ఆశా భావం వ్యక్తం చేశారు. మీ అందరి మద్దతు కూడ భారతీయ జనతా పార్టీకి ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో బీజేపీ మాజీ కార్పోరేటర్ శ్రీదేవి చంద్రమౌళి,నాయకులు కన్నం శ్రీనివాస్, అశోక్, ఉపేంధర్, కిరణ్,బాలు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డి ఎం

తొర్రూరు, ఫిబ్రవరి 20 వాయిస్ టుడే : శుక్రవారం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తొర్రూర్ డిపో మేనేజర్ శ్రీమతి వి పద్మావతి గారు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయారూట్లలోని బస్సుల గురించి మరియు బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి మీ యొక్క విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించగలరని తెలియజేశారు మీరు చేయవలసిన ఫోన్ నెంబర్9959226053.



## రైతులకు కొత్త పంట ఋణాలు మంజూరు చేయాలి

**డిపాజిట్లు,రుణాల రికవరిపై దృష్టి సారించాలి**

**గడువులోగా లక్ష్యాలను సాధించాలి**

**తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట ఋణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మరియు డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ లోని డిసిసిబి బ్యాంక్ లో రాయపర్తి, నందనం, ఐనవోలు మరియు వర్ధన్నపేట సోసిటీల్లు మరియు ఐనవోలు, వర్ధన్నపేట డీసీసీబీ బ్యాంకుల మేనేజర్లు, నోడల్ అధికారులు, సొసైటీ సిబ్బందితో మార్నేని రవీందర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో పంట రుణమాఫీ కానీ రైతుల ఖాతాలు మెరుగు పరిచి వారికి మాఫీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న ఋణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేయాలని, బ్యాంకు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, డిపాజిట్లు మరియు బంగారు రుణాలపై దృష్టిసారిస్తూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో నోడల్ అధికారిని ఏజిఎం గొట్టం స్రవంతి, బ్రాంచ్ మేనేజర్లు సమత, శ్రావణ్,బద్రునాయక్,పాక్స్ చైర్మన్లు రాజేష్ ఖన్నా,రామచంద్ర రెడ్డి,సొసైటీ సీఈఓలు యాదగిరి,సంపత్,సోమయ్య,సిబ్బంది సురేష్,సమ్మయ్య,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో 10వ తరగతి విద్యార్థిని మృతి



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 20: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీనిధి (14) అనే విద్యార్థిని గురువారం గుండెపోటుతో మృతి చెందింది. రామారెడ్డి మండలం సింగరాయిపల్లి గ్రామానికి చెందిన శ్రీనిధి కామారెడ్డిలో ఉంటూ చదువుకుంటుంది. ఉదయం పాఠశాలకు వెళ్తున్న క్రమంలో పాఠశాలకు సమీపంలో గుండెలో నొప్పిరావడంతో ఆమె సృహ కోల్పోయి కిందపడిపోయింది. పాఠశాల ఉపాధ్యాయుడు గమనించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ ఆమె నుంచి స్పందన రాకపోవడంతో మరో ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమెకు సీపీఆర్ చేసిన ఫలితం లేకపోవడంతో విద్యార్థిని మృతి చెందినట్లు ధృవీకరించారు. ఆమె మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని మృతి చెందడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై అశోక్ కుమార్‌కు సిపిఎం మద్దతు

**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం**



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 17: నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎన్నికల్లో టీచర్ గా పనిచేసి రిటైర్మెంట్ అయిన నిరాడంబరంగా జీవిస్తున్న వై అశోక్ కుమార్ గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం మిగతా ఇద్దరు అభ్యర్థులు కూడా ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారి మరొకరు ప్రవేట్ విద్యాసంస్థల అధిపతి వీరు వీరి ప్రయోజనాల కోసం వ్యాపారాల Jldi వస్తున్నారు. Play ప్రభుత్వ విద్యా విధానం పకడ్బందీగా అమలు కోసం ఉద్యమించేందుకు కాదన్నారు. కాబట్టి నిజాయితీగా ఉండే అశోక్ కుమార్ గారిని గెలిపిస్తే ఓటు వేసిన మనకు విలువ ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్. మూతి రామ్ నాయక్. కొత్త నరసింహులు పాల్గొన్నారు.





## సీసీ కెమెరాలు ఏర్పాటుతో అన్ని రకాలుగా కేసులను చేదించవచ్చు: మల్టీ జోన్ ఐ జి చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 20: కెమెరా సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని మల్టీ జోనల్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి గురువారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన రామాయణ కంట్రోల్ రూమ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. కామారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు పట్టణంలోని పలువురు దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలుగా ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. సీసీ కెమెరాలు ఎంతో ఎక్కువగా ఉంటే పట్టణమంతా ప్రశాంతంగా ఉంటుందన్నారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా క్షణాలలోనే చేదించవచ్చున్నారు. అనంతరం మరో దాతలను ఐ జి చంద్రశేఖర్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎస్పీ సింధు శర్మ,ఎ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి రూరల్ సిఐ రామన్ ఎస్ ఐ లు పోలీసులు ట్రాఫిక్ పోలీసులు ఇతర అన్ని విభాగాలకు సంబంధించిన పోలీసులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఐజి రాక సందర్భంగా పోలీసులు పట్టణంలో గట్టి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.




## ఉపాధి హామీ పనులు పరిశీలించిన మాజీ ఎంపీటీసీ నీరజ నర్సింలు

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 20 : కోనాపూర్ యాడారం బిబిపేట్ మండల్ లో కూడా ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు తెలపడం జరిగింది. గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఉపాధి పనులు జరిగా ఇప్పటికే పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫీల్డ్ ఆఫీసర్ కు రెండు రోజుల నుండి గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ నరసింహులు దగ్గరికి రావడం జరిగింది ఫీల్డ్ ఆఫీసర్ ఫోన్ చేస్తే ఫోన్ తీయకుండా రిప్లై ఇవ్వడంతో ఈరోజు అలా బాధను చెప్పడం జరిగింది ఇప్పటికైనా రోజువారి కూలీ 260 రూపాయలు చెల్లించాలని ప్రతి ఒక్క జాబ్ కార్డు ఉన్నవారికి అలాగే గతంలో ఎండలు భగభగ మండుతున్న అంతులతో ఒక టెంటు వాటర్ ఒక డాక్టర్ను కూడా ఏర్పాటు చేయాలని ఆమె ఒక ప్రకటనలో తెలపడం జరిగింది గ్రామాల్లో పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎపిఓ రజిని టి ఏ వినయ్ భరత్ పంచాయతి అశోక్ ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొనడం జరిగింది అన్ని గ్రామాల్లో 50 మంది తగ్గకుండ పనులు చేయాలని తెలపడం జరిగింది అలాగే అన్ని గ్రామాలలో నర్సరీలు 100% జర్మినేషన్ ఉండే విధంగా అందరు పంచాయతీ కార్యదర్శులకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జరిచేయునది బిబిపేట పెద్ద చెరువు నందు అందులో అడివి పందులు మరియు తుమ్మలు ఉన్నందున బుష్ కటింగ్ కూడా తొలగించాలని మత్తడి నుంచి ఉప్పరపల్లి చివర వద్ద రోడ్డుపైన తుమ్మలు తొలగించాలని కొరివి నర్సింలు మాట్లాడుతూ తుమ్మలన్నీ తొలగించిన తర్వాత కట్ చెరువు కట్టను పరిశు భ్రతముగా చేయాలని ప్రమాదకరమైన తుమ్మ చెట్లు ఉండడంతో ప్రజలు ప్రాణాపతలకు గురైతున్నారు ఆ చెట్టు సందులోకి పోయి ఆత్మహత్యలు లాంటి చేసుకుంటుంది కాబట్టి వెంటనే ఈ పనిని ఉపాధి హామీ పనులను బుష్ కటింగ్ కు మళ్ళించాలని కొరివి నర్సింలు తెలపడం జరిగింది.

# పేదలకిస్తే ఉచితాలు.. పెద్దలకిస్తే రాయితీలా..

### సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట ,ఫిబ్రవరి 20(వాయిస్ టుడే ప్రతినిధి): ఉచితాలతో సోమరితనం పెరుగుతుందని అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తి వ్యాఖ్యానించడం సరికాదని పేదలకు ఇస్తే ఉచితాలు పెద్దలకు ఇస్తే రాయితీల అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు ఈరోజు సిపిఎం జిల్లా కార్యాలయం ఎంబీఎన్ భవనంలో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల సంపదను దోచుకుంటున్న పెద్దలకు ఇస్తున్న రాయితీల పట్ల మాట్లాడని కోర్టులు పేదల కోసం ఉచితాలు ఇస్తే సరికాదని మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఎరువులు, పురుగుమందుల మీద ఇచ్చే సబ్సిడీలు రైతులకు పెట్టుబడి భారం తగ్గిస్తాయని,విద్యుత్తు, మంచినీరు, రేషన్ సరుకుల మీద ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పేద కుటుంబాల మీద భారం తగ్గిస్తాయని, వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు ఇచ్చే పింఛన్లు వారి రోజువారీ ఆదాయానికి తోడవుతూ ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని అన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు ముందురోజు ప్రవేశపెట్టిన ఆర్థికసర్వే రిపోర్టు, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయినందువల్ల సరుకుల అమ్మకాలు తగ్గాయని,ఉపాధి అవకాశాలు పడిపోయాయని, ధరలు పెరిగాయని, ఆహార సరుకుల ధరలు మరింత పెరిగాయని తేల్చిందన్నారు. ఆర్థిక వ్యవస్థ మీద వీటి పర్యవసానాలు తీవ్రంగా ఉన్నాయని హెచ్చరించిందని తెలిపారు.గత ఐదేండ్లుగా నెలసరి వేతన జీవులకు, స్వయం ఉపాధి కార్మి కులకు నిజవేతనాలు పడిపోయాయని ఆర్థిక సర్వే రిపోర్టు స్పష్టం చేసిందిన్నారు. ఈ పరిస్థితుల్లో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చించే ప్రతి రూపాయి ప్రజల కొనుగోలు శక్తి పెంచదానికి, ధరల పెరుగుదలతో ప్రస్తుతం పేదల ఆదాయం తిండికే సరిపోతున్నదన్నారు.

అందుకే పేదలకు ప్రభుత్వం ఏ రూపంలో ఆర్థిక సహాయం చేసినప్పటికీ అది వారి మౌలిక అవసరాలు తీర్చుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. ఇందుకు భిన్నంగా రాయితీల పేరుతో పాల కులు బడాబాబులకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారని ఫలితంగా వారి ఆస్తులు పెంచుకుంటున్నారే తప్ప పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించేవైపు వారి దృష్టి లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలను పెట్టుబడిదారులు దుబారా ఖర్చులకు వినియోగిస్తున్నారని అన్నారు. గతంలో మోడీ ప్రభుత్వం పది శాతం కార్పొరేట్ పన్ను తగ్గించడం ద్వారా ప్రభుత్వం వదులుకున్న ఆదాయం ఏటా రూ.ఒక లక్షా నలభైఐదు వేల కోట్లు. ఇది పెట్టుబడుల్లోకి రాలేదని, బడాబాబులు ఆస్తులు పెంచుకున్నారని అన్నారు. రాయితీల పేరుతో వీరికిచ్చేవన్నీ ఉచితాలు కాదా? కార్మికులు కంపెనీల్లో, వ్యవసాయ కూలీలు భూమి మీద పని చేస్తారని వీరికి యజమానులు తగిన వేతనం చెల్లించటంలేదని ఫలితంగా వారి ఆదాయం తిండి ఖర్చుకే సరిపోవడంలేదన్నారు. వీరికి కనీసం నెలకు రూ.26 వేలు వేతనం చెల్లించాలని ఆదేశించడానికి పాలకులు సిద్ధంగా లేరని ప్రభుత్వం సహాయం చేయవలసింది ఈ పేదలకు తప్ప పెద్దలకు కాదన్నారు.

బడాబాబుల ప్రయోజనాల కోసం అవసరమైనపుడు సంక్షేమ పథకాలనీ, లేనప్పుడు ఉచితాలనీ మాట్లాడతారునీ సరళీకృత ఆర్థిక విధానాల ఫలితంగా నిజ వేతనాలు, ఉపాధి అవకాశాలు పడిపోయి. నిరుద్యోగం, ధరలు పెరిగి. ప్రజల్లో అసంతృప్తి రగులుతుందన్నారు ఇలాంటి సందర్భాల్లో పేదలకు విద్యా వైద్యం సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలపైనే ఉందని తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదలకు ప్రాముఖ్యత ఇవ్వలేదని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసే విధంగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ ఉందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల పట్ల ప్రజల నుండి వెలువెత్తుతున్న అసంతృప్తిని చల్లార్చి విధంగా పథకాల అమలు ఉండాలని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు రావలసిన వాటా కోసం, రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది , కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు,కోట గోపి మట్టిపల్లి సైదులు,చెరుకు ఏకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## త్వరితగతిన పంట నమోదు చేయాలి: ఏడిఏ సరిత

పాలేరు ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే )పాలేరు నియోజకవర్గంలోని జీళ్ళచెరువు గ్రామంలో డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని గురువారం కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్ పంటను మొదటి కార్యక్రమాన్ని పొరపాట్లు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఏఈఓలకు సూచించారు. అనంతరం రైతులకు పామాయిల్ పంటపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## వీరబాబుకు సన్మానం



కోదాడ /నడిగూడెం: ఫిబ్రవరి 20(వాయిస్ టుడే ప్రతినిధి) : బిజెపి రాష్ట్ర నాయకురాలు గౌరవనీయులు, పూజ్యులు, శ్రీ బండారు కవిత అమరేందర్ రెడ్డి దంపతులను మొదటిసారిగా బిజెపి నడిగూడెం మండల అధ్యక్షుని హెూదాలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందడం జరిగింది. వారు పార్టీ బలోపేతానికి కృషిచేయాలనీ ఆకాంక్షించారు.

## నిమ్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

**కళాశాల యజమానిపై అగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 20: (జడ్చర్ల) పోలేపల్లి సెజ్ లో ఉన్న నిమ్స్ యూనివర్సిటీ విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారు. గత రెండు ,మూడు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటనలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల పెద్ద ఎత్తున అస్వస్థతకు గురయ్యారు. కళాశాలకు చెడ్డపేరు వస్తుందనే ఉద్దేశంతో కళాశాల యజమాన్యం విషయం బయటకు రాకుండా యూనివర్సిటీలోనే వైద్య సేవలు అందిస్తూ ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులను,మీడియాను సిబ్బంది లోపలికి అనుమతి ఇవ్వలేదు.దీంతో కొందరు వ్యక్తులు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి యూనివర్సిటీకి చేరుకున్నారు. 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై వైద్య సేవలు పొందుతున్న అంశాన్ని స్వయంగా గుర్తించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే మెరుగైన వైద్యం అందించాల్సింది పోయి.ఇక్కడే వైద్యం చేస్తారా. ఎందుకు ఈ నిర్లక్ష్యం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు తీసుకువెళ్లండి..లేదంటే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఎమ్మెల్యే సిబ్బందిని హెచ్చరించారు. దీంతో 108 వాహనాలను రప్పించి మెరుగైన వైద్యం కోసం అస్వస్థతకు గురైన విద్యార్థులను జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు.



## మహా కుంభమేళాలో ఎంపీ వద్దిరాజు



హైదరాబాద్, ఫిబ్రవరి20(వాయిస్ టుడే ప్రతినిధి. వై.వి): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు మహా కుంభమేళ సందర్భంగా ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించారు. మహా కుంభమేళ 144 సంవత్సరాలకొకసారి జరుగుతుందన్న విషయం తెలిసిందే.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగరాజ్ (అలహాబాద్)వద్ద గంగా,యమున, సరస్వతి (అంతర్వాహిని)నదులు కలవడాన్ని త్రివేణి సంగమం అంటారు.మహా కుంభమేళ సందర్భంగా ఈ సంగమంలో స్నానం చేయడం పరమ పవిత్రమైనదని,పూర్వజన్మ సుకృతమని భావిస్తారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు గురువారం భక్తి ప్రపత్తులతో పుణ్య స్నానమాచరించి గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ సమర్పించారు.

## యాదగిరి శేఖర్ రావు గెలుపే లక్ష్యంగా ట్రస్మా భీమదేవరపల్లి శాఖ



భీమదేవరపల్లి, (వాయిస్ టుడే): తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇండిపెండెన్స్ అభ్యర్థిగా పోటీలో ఉండడంతో, మండలంలోని కొత్తకొండ, ముస్తఫాపూర్, వీరభద్రనగర్, గొల్లపల్లి గ్రామాలలో భీమదేవరపల్లి ట్రస్మా ఆధ్వర్యంలో పట్టభద్రులను కలు స్తూ, కలవని వారికి ఫోను ద్వారా మాట్లాడి, వాట్సప్ లో యాదగిరి శేఖర్ రావు ఫోటోను పంపి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హనుమకొండ డివిజన్ కన్వీనర్స్ చెప్యాల గోపాల్ రెడ్డి, పెగడపల్లి రమేష్, భీమదేవరపల్లి మండల ఎమ్మెల్సీ ఇన్చార్జికో కన్వీనర్ అచ్చ అశోక్ పాల్గొని ఓటర్లను కోరుతూ శేఖర్ రావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగారు.

## జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ గోపి, మధుకి ఆర్థిక సహాయం



పాలేరు, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే): ఖమ్మం రూరల్ మండలం,ఏం వెంకటాయపాలెం కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు యువనేత గోపి, మధు లు ఇటీవల అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.భాదిత కుటుంబాలకు మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,మండల నాయకులు నాగండ్ల ఉపేందర్, పాపిట్ల శ్రీను,గ్రామ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ,రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, యుగంధర్, సత్తార్ పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీని గెలిపించండి: మంత్రి సీతక్క

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ వాయిస్ టుడే : మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూర్ నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి, మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్‌లోని వినయ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు.



**బీఆర్ఎస్-బీజేపీ కలయిక......**

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) మరియు బీజేపీ పార్టీలు ఒకటేనని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థులను నిలబెట్టకుండా బీజేపీకి మద్దతు ఇచ్చారని, బీజేపీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి మరింత మద్దతుగా నిలిచారన్నారు. బీజేపీ గ్యాస్ సిలిండర్లను రూ.1200కి అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ.500కే ప్రజలకు అందజేస్తుందని గుర్తుచేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు.....**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిందని, ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ఆ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. కొమురం భీం జిల్లాకు 500కుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని వెల్లడించారు.

**భూ సమస్యల పరిష్కారంపై హామీ.......**

ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జిల్లాలో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా పని చేస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని ప్రజలను కోరారు.

**సిర్పూర్ నేతల గైర్హాజరు.......**

సీతక్క పర్యటనలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హాజరు కాలేదని, వారు ఏ వైఖరిని అనుసరించాలను కుంటున్నారో తేల్చుకున్న తర్వాతనే మాట్లాడతామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూర్ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విటల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, కొమురం భీం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు, సుగుణక్క, శ్యామ్ నాయక్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, టీపీసీసీ సభ్యుడు అర్షద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన తండా ప్రజల దాహార్తిని తీర్చిన చించోడ్ అభిమన్యు రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 20 (జడ్చర్ల): రాజాపూర్ మండలం పరిధిలో ఉన్న కుర్ర తండాలో సవికాలం వస్తున్న తరుణంలో గతంలో నీటి సమస్యలు ఉండేవి ది గమనించి త్రాగునీటి కష్టాలు గ్రామాల్లో మొదలవుతాయని ముందుగానే గుర్తించిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి మండల కొర్రతాండ గ్రామ పంచాయతీలో తన సొంత ఖర్చులతో వేయించిన బోర్ ను గురువారం ప్రారంభించారు. నీరు పుష్కలంగా రావాడంతో కొర్రతాండ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ అభిమన్యు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్యా నాయక్, కొర్ర హాథీరాం, తావుర్య, కొర్ర పాండు, లింగ్యా తండా వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా ఒకరి మృతి, మరొక్కరికి తీవ్ర గాయాలు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20, (వాయిస్ టుడే): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనరసింగాపూర్ గ్రామంలో ఏడు మేకల సంపత్ వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా ప్రమాదవశాత్తు క్రేన్ బావిలో పడింది. ఈ సంఘటనలో గండికోట ఎల్లయ్య(70) అక్కడికక్కడే మృతి చెందగా ఇదే గ్రామానికి చెందిన వేల్పుల వెంకటయ్య పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన స్థలాన్ని చేరుకొని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు సంధిలా కృష్ణ ముదిరాజ్



(నర్సాపూర్ మండల ప్రతినిధి) నర్సాపూర్ మండలం రుస్తుంపేట్ గ్రామానికి సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల కార్యాచరణకై నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి తో రుస్తుంపేట్ యువజన కాంగ్రెస్ నాయకులు కృష్ణ ముదిరాజ్ ప్రత్యేకంగా భేటీ కావడం జరిగింది, రుస్తుంపేట్ గ్రామానికి సంబంధించి పెండింగ్ బిల్లులు, నర్సాపూర్ నుండి రుస్తుంపేట్, మూసాపేట్ నాగులాపల్లి మీదగా సికింద్లపూర్ వరకు బీటీ రోడ్డు టెండరు ప్రక్రియ, అలాగే మిగత పెండింగ్ విషయాల గురించి చర్చించడం జరిగింది, దానికి ఆవుల రాజి రెడ్డి వీటి గురించి ప్రతేకంగా చొరవ తీసుకోని సంబందిత శాఖల మంత్రులని కలిసి పనులు తొందరగా పూర్తి అయ్యేటట్టు చూస్తానని హామీ ఇచ్చినట్టు యువజన కాంగ్రెస్ నాయకులు కృష్ణ ముదిరాజ్ తెలిపారు.

## పత్తి పంట వేయకుండా ప్రభుత్వం నుంచివచ్చే సబ్సిడీ తీసుకున్న రైతులపై చర్యలేవి

### మౌనంగా అధికారులు ఫోర్జరీపై చర్యలు ఉంటాయా ఉండవా?


వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 21 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ని గత కొద్దిరోజులుగా నడుస్తున్న ఏ ఈ ఓ ల ఫోర్జరీ కేసు వ్యవహారం రోజుకు ఒక కొత్త మలుపు తిరుగుతుంది సీసీ ఐ పత్తి కొనుగోలులో హుస్నాబాద్ మండలంలో ని నాలుగు సీసీ ఐ ఐకేంద్రాలను ఏర్పాటు చేశారు కానీ ఇటీవల మండలంలో ఏఈఓల ఫోర్జరీ సంతకాల కు సంబంధించి జిల్లా వ్యవసాయ అధికారి మార్కెటింగ్ శాఖ అధికారి పూర్తిస్థాయిలో విచారణ జరపడం జరిగింది. ఇట్టి విచారణలో 18 మందిరైతులకు సంబంధించిన టి ఆర్ లో ఫోర్జరీ సంతకాలతో రైతులకు పత్తి అమ్ముకోవడాని కి అనుమతి ఇచ్చారు కానీ వాస్తవానికి జిల్లాఅధికారుల విచారణలో పైన తెలిపిన రైతులు పత్తి పంట వేయలేదని పక్కన ఉన్న రైతులు చెప్పడం జరిగింది వాస్తవానికి వీరి యొక్క సంతకాలు కూడా కేటాయించిన టి ఆర్ లో లేవు అంతేకాకుండా రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతకం కూడా లేదు మరియు పత్తి పంట వేయకుండా వారికి వచ్చిన సబ్సిడీని ఆ యొక్క చెక్కును దర్జాగా తీసుకోవడం జరిగింది. తీసుకొని అధికారులకు మరియు దళారులకు అందరికీ పంచి ఇవ్వడం జరిగింది కానీ రైతులు మాత్రం చెక్కుమాకు సంబంధం లేదని చెప్పలేదు వారి వాటా తీసుకొని మాకేం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరించారు ఇందులో వ్యాపారస్తుల ప్రమేయం ఉన్నట్టుగా సమాచారం సీసీఐ కేంద్రాల వద్ద ఫోటో దిగినప్పుడు సదర్ రైతులు కెమెరా ముందు లేరని తెలుస్తుంది పాస్ బుక్ లో ఉన్న ఫోటోలు సీసీఐ కేంద్రాల వద్ద ఉన్న ఫోటో లలో తేడా ఉన్న ట్టు తెలుస్తుంది ఇట్టి విషయంలో అధికారుల ప్రమేయం ఉన్నట్టుగా సమాచారం ఇట్టి విషయంపై పూర్తి విచారణ జరిపించి వివరాలు తెలియజేయాలని ప్రభుత్వ సొమ్మును వృధాగా కాపాడాలని హుస్నాబాద్ ప్రజలు కోరుకుంటున్నారు అంతేకాకుండా భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరుగుతుంది రైతు ఐక్యత సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్లరవీందర్ గౌడ్



## మేధావుల సభకు మేధావులను పంపండి

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-20వాయిస్ టుడే: మేధావుల సభలో మేధావులు ఉంటేనే చట్టాలలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే చట్టాలు వెలుగులోకి వస్తాయని సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో కోర్టులో న్యాయవాదులను కలిసి కరీంనగర్,నిజామాబాద్ ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల పులి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈనెల ఇరవై ఏడు న జరగనున్న పట్ట భద్రుల ఎన్నికలలో బీసీ బిడ్డను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్పొరేట్ వ్యక్తులను కాకుండా సామాన్యులకు అందుబాటులో ఉండే, సామాన్యంగా ఉండే వ్యక్తిని ఆదరించి చట్టసభలకు మేధావుల సభకు పంపిస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాజ్ కుమార్ శ్రీకాంత్ రెడ్డి తుమ్మ నిశాంత్ పొన్నం చంద్రయ్య గౌడ్ ఆరెపల్లి సర్వేశ్. రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



రాయికల్( వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండే నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ రూపొందించి ఉద్యోగాల భర్తీ చేపట్టిందని విద్యావంతులైన పట్టభద్రులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల్లో మనం ఆశించిన ఫలితాన్ని పొందలేక కొంత నిరాశ చెందాం తర్వాత మీ అందరి సూచనలతో సహకారంతో రాజకీయాలకు అతీతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందడం జరిగిందన్నారు. పట్టభద్రులు అంటే మేధావులు ఉద్యోగులు ఉపాధ్యాయులు నిరుద్యోగ యువత మేధావులు ప్రాతినిధ్యం వహించే ఎన్నిక పట్టభద్రుల ఎన్నికలన్నారు.సాధారణ ఎన్నికలు అంటే ఆర్థిక భారంతో ముడిపడి ఉంటుంది కానీ మనం ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 42 నియోజకవర్గాల్లో మనం ఓట్లు సంపాదించి మొదటి ప్రాధాన్యత క్రమంలో గెలుపొందడం జరిగిందని గుర్తు చేశారు.నేను 1981వ సంవత్సరంలో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టాను ఆనాటి నుండి ఈనాటి వరకు నాలుగు దశాబ్దాల కాలం నుండి ప్రజా సేవలో ఉంటున్నానని తాను ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలో ఉంటాను అన్నారు.శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన ఫలితం రాకపోవడంతో ఇప్పుడున్న శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేయడం కొంతవరకు వయస్సు, ఆర్థికమైన సమస్యల వలన పోటీ చేయడానికి ధైర్యం చాలా లేదని భావోద్వేగానికి గురయ్యారు. ఉన్న అభ్యర్థుల్లో అందరికంటే మెరుగైన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సూచించారు.మెరుగైన,నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉండేవారని గతంలో విద్య కోసం గుంటూరు, నెల్లూరు వైపు వెళ్లే వారిమి బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కూడా గుంటూరు వెళ్లి చదివారని తెలిపారు.అలాంటి సమయంలో తెలంగాణ ప్రాంత ప్రజలకు నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందించాడని అన్నారు.మన ప్రత్యర్థి పార్టీ బిజెపి పార్టీ ఆ పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు మతతత్వ విధానాలు, ఆయన ఓ వ్యాపారవేత్త ,ఒక రియల్ ఎస్టేట్ ఆయన ఓ విద్యావంతుడు కాదు విద్యావంతులను తీర్చిదిద్దలేదని విమర్శించారు.మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి తన గెలుపు కోసం శాయశక్తుల పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మాజీ సర్పంచులు ఎద్దండి భూమ రెడ్డి,తంగేళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,తలారి రాజేష్, ఎద్దండి దివాకర్,బాపురపు నరసయ్య,హరీష్ రావు, గంగారెడ్డి,రాజీవ్,శివ,సంతోష్,సాగర్, జలపతి పాల్గొన్నారు.




## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

కోదాడ, ఫిబ్రవరి 20(వాయిస్ టుడే ప్రతినిధి) గురువారం నాడు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ యందు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా ఏర్పాటుచేసిన మోటివేషన్ క్లాస్ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ మునగాల ప్రిన్సిపాల్, మోటివేషన్ స్పీకర్ బూ ర సైదయ్య గౌడ్ పాల్గొని మాట్లాడినారు. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు, తరగతి ఉపాధ్యాయులు చెప్పిన సలహాలు పాటించి పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. విద్యార్థులు సూర్యోదయం కంటే ముందుగానే ఉదయం ఐదు గంటల వరకు నిద్ర నుండి లేచి చదవాలి, రాత్రిపూట ఏడు గంటలు నిద్రపోవాలి, బలవర్ధకమైన పౌష్టికాహారంతో ఆకుకూరలు కూరగాయలతో కూడిన ఆహారం తీసుకోవాలి, సెల్ ఫోన్ తో సమయం వృధా చేయవద్దు, రిస్క్ తో కూడిన దూర ప్రయాణాలు పెట్టుకోవద్దు అని తెలియజేశారు. పరీక్షల సమయంలో సబ్జెక్టు విషయాలు రివిజన్, రీడింగ్, ప్రాక్టీ స్, మోడల్ పరీక్షలు రాయడం, పరీక్షల ముందు సానుకూల దృక్పథం తో ఉండాలని తెలిపారు. కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ మాట్లాడినారు. విద్యార్థులు పరీక్షలలో ఉన్నతమైన ఫలితాలు సాధించడానికి మోటివేషన్ క్లాసులు ఉపాధ్యాయుల సూచనలు సలహాలు, తల్లిదండ్రుల సహకారం అవసరమని గుర్తించి, విద్యార్థులు పాటించాలని తెలిపారు. సమయం వృధా చేయకుండా, పరీక్షల ఒత్తిడికి గురికాకుండా విద్యార్థులు సమయ ప్రణాళికతో చదివి ఉత్తీర్ణులు కావాలని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా జహంగీర్

### నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షుడు షేక్ గౌస్



ముస్తాబాద్/ రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే ప్రతినిధి/మెంగని రాజు/ఫిబ్రవరి ,20: అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షుడు షేక్ గౌస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జహంగీర్ ను జిల్లా అధ్యక్షునిగా నియమించి నియామక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా నియమించిన సందర్భంగా జాతీయ అధ్యక్షునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గత 30 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ప్రజా జీవితంలో ఉన్నానని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నానని, బ్రతుకుదెరువు కోసం ఎడారి దేశం వెళ్లి అక్కడికి వచ్చిన మన దేశ కార్మిక సోదరులకు జరుగుతున్నటువంటి అన్యాయాలపై స్పందిస్తూ అక్కడి ప్రభుత్వంతో పోరాటం చేశానని పేర్కొన్నారు.మన ప్రాంతానికి వచ్చిన తర్వాత కూడా అదే పోరాటాన్ని నిత్యం కొనసాగిస్తున్నానన్నారు.మన జిల్లా ప్రజల పక్షాన ప్రజా హక్కులకు ఎక్కడ భంగం కలిగినా ప్రజల గొంతుకై పోరాటం చేస్తానని వెల్లడించారు.పీడిత ప్రజల పక్షాన వారి హక్కుల సాధనే ధ్యేయంగా పనిచేస్తానని తెలియజేశారు. నాకు సహకరించిన మండల నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




## తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

రామకృష్ణాపూర్ ఫిబ్రవరి (వాయిస్ టుడే) తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో 70 మంది బ్లడ్ డొనేషన్ చేశారు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల కోసం రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ,టిపిసిసి జనరల్ సెక్రటరీ రఘునాథరెడ్డి ,సీనియర్ నాయకులు గాండ్ల సమ్మన్న ,ఎర్రబెల్లి ప్రేమలత రాజేష్, బింగి శివ కిరణ్ ,హమాలి సంఘం సభ్యులు, ట్రస్మా సభ్యులు,పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా

**కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు**

**స్నేహ టీవీ రిపోర్టర్‌కి 5000 రూపాయల ఆర్థిక సహాయం**

కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి) : జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా వారి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు కొనసాగుతామని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన స్నేహ టీవీ రిపోర్టర్ సోమపంగు వెంకటేశ్వర్లు గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ తరపున గురువారం వెంకటేశ్వర్లను పరామర్శించారు. అనంతరం ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం చెక్కును 5000రూ వెంకటేశ్వర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, తోటపల్లి నాగరాజు, కలకొండ బుచ్చి రాములు, కుర్ర రామారావు, గడ్డం లక్ష్మీనారాయణ, మొగిలిచర్ల నాగరాజు, సోమపంగు సూర్య తేజ పాల్గొన్నారు.

